www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 51 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు శనివారం సెప్టెంబర్ 26,2026 పేజీలు:12 వెల.10/-

## గణేశ్ నిమజ్జనం.. చార్మినార్ వద్ద హైఅలర్ట్

హైదరాబాద్: నగరంలో గణేశ్ నిమజ్జనోత్సవం కొనసాగుతోంది. గణేష్ నిమజ్జనం, శుక్రవారం ప్రార్థనలు ఒకే రోజు రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. చార్మినార్ వద్ద హైఅలర్ట్ విధించారు. చార్మినార్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. బాంబ్ స్క్వాడ్ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా చార్మినార్ సమీపంలోని దుకాణాలను మూసివేశారు. అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపట్టారు.



## గంగమ్మ ఒడికి గౌరీ తనయుడు..
# భక్తజనసందోహం నడుమ నిమజ్జనం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:
ఖైరతాబాద్ బడా గణేశుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఎన్టీఆర్ మార్గ్‌లోని క్రేన్ నంబర్ 4 వద్ద నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. శుక్రవారం ఉదయం 9.30 గంటల సమయంలో ఖైరతాబాద్ నుంచి శోభాయాత్ర ప్రారంభమైంది. సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ఈ శోభాయాత్ర కొనసాగింది. మధ్యాహ్నం 2.15 గంటలకు హుస్సేన్‌సాగర్‌లో భారీ క్రేన్ల సాయంతో నిమజ్జన ప్రక్రియను పూర్తిచేశారు.

## బాలాపూర్ లడ్డూకు రికార్డు ధర
# రూ.39 లక్షల



హైదరాబాద్: నగరంలోని బాలాపూర్‌లో గణేశుడి లడ్డూ వేలం పూర్తయింది. ఈసారి లడ్డూ రికార్డు ధర పలికింది. వనస్థలిపురంలోని సాహెబ్‌నగర్‌కు చెందిన సామ ప్రణీత్‌రెడ్డి సొంతమైంది. రూ.39లక్షలకు ఆయన దీన్ని సొంతం చేసుకున్నారు. వేలంలో పాల్గొనేందుకు 8 మంది తమ పేర్లను నమోదు చేసుకోగా.. చివరికి ప్రణీత్‌రెడ్డిని లడ్డూ వరించింది. గతేడాది రూ.35 లక్షలు పలికింది. వినాయక ఉత్సవాల్లో బాలాపూర్‌కి ప్రత్యేక స్థానం ఉంది. స్వామివారికి సమర్పించే లడ్డూ ప్రసాదం ప్రత్యేక గుర్తింపు సాధించింది. నవరాత్రులు పూజలందుకునే స్వామివారి చేతిలోని 21 కిలోల లడ్డూను పొందడం ద్వారా శుభం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు. అందుకే వేలంలో దక్కించుకునేందుకు పోటీ పడుతుంటారు.

**రూ.450 నుంచి నుంచి రూ.39 లక్షల వరకు..**

బాలాపూర్ వినాయకుడికి 45 ఏళ్ల ఘన చరిత ఉంది. లంబోదరుడిపై భక్తులకు ఉన్న విశ్వాసాన్ని ఇనుమడింపజేయాలన్న ఆలోచనతో మొట్టమొదటిసారిగా బాలాపూర్ ఉత్సవ సమితి 1994లో లడ్డూ వేలం నిర్వహించింది. మొదటిసారిగా లడ్డూ ప్రసాదాన్ని రూ.450కు కైవసం చేసుకున్న రైతు కొలను మోహన్‌రెడ్డి.. దాన్ని కుటుంబ సభ్యులు, బంధువులకు పంచి.. మిగతాది పొలాల్లో చల్లారు. 2లో



## ‘బ్రహ్మోస్’తో పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులు: అమిత్ షా

- బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులంటూ అమిత్ షా
- ఏకే-203 రైఫిళ్లతో మావోయిస్టులు, ఉగ్రవాదులకు భయం
- ఆపరేషన్ సిందూర్‌లో బ్రహ్మోస్ దాడులను గుర్తుచేసిన షా
- యూపీలో రక్షణ, వాహన రంగాల పురోగతి
- భారత్ స్థిరమైన ఆర్థిక వృద్ధి సాధిస్తోందని వ్యాఖ్య
- పలు దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వెల్లడి
- ‘వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్’ విధానంపై ప్రశంసలు

2లో

## సీఎం రేవంత్‌కు ఆర్యదాన్ మొహమ్మద్
# బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు

**రాజ్యాంగ పరిరక్షణకు లౌకికవాదులు ఏకం కావాలి**



- మతతత్వ శక్తులను అడ్డుకోవాలని రేవంత్ పిలుపు
- నిలంబూర్‌లో బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు
- మోదీపై ఓటు, పార్టీ, నిధుల చోరీ ఆరోపణలు
- యువత భవిష్యత్తును చోరీ చేస్తున్నారని విమర్శ
- రాజ్యాంగ వ్యతిరేక శక్తులను గద్దె దించాలని పిలుపు

రాజ్యాంగ పరిరక్షణకు లౌకికవాదులు అందరూ కలిసి రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేరళంలో ఆర్యదాన్ మొహమ్మద్ నాలుగో వర్ధంతి సందర్భంగా.. నిలంబూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డును రేవంత్‌రెడ్డి అందుకున్నారు. అనంతరం మాట్లాడిన సీఎం.. దేశంలో మతతత్వ శక్తులను అడ్డుకోవడమే ఆర్యదాన్ మొహమ్మద్‌కు ఇచ్చే నివాళి అని తెలిపారు. కేరళంలో కాంగ్రెస్ సర్కార్ ఉన్న ప్రతిసారి.. కేంద్రంలోనూ అధికారంలో ఉండేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఓటు చోరీ, పార్టీ చోరీ, నిధుల చోరీ సహా.. దేశ యువత భవిష్యత్తును సైతం చోరీ చేస్తున్నారని ఆరోపించారు. దీన్ని అడ్డుకునేందుకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాజ్యాంగ వ్యతిరేక శక్తులను గద్దె దించాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

## వ్యవసాయ రంగంలో సీఎస్ఆర్ సహకారానికి పరిశ్రమలతో ఐకార్ భాగస్వామ్యాలను సులభతరం చేసిన అగ్రిఇన్నోవేట్ ఇండియా



2లో

న్యూఢిల్లీలో అగ్రిఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ 15వ వార్షిక సర్వసభ్య సమావేశం, 71వ బోర్డు సమావేశం

## నిమజ్జనోత్సవాల ప్రక్రియను వేగంగా
# పూర్తి చేయాలి

హైదరాబాద్: గణేశ్ నిమజ్జనోత్సవాల ప్రక్రియను ఉత్సవ నిర్వాహకులు వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. వర్షం కురిసే అవకాశమున్నందున నిర్వాహకులు ఈ దిశగా ఆలోచించాలని కోరారు. ఈ రోజు రాత్రి వరకు నిమజ్జనోత్సవాన్ని పూర్తి చేయాలనే భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. గణేశ్ నిమజ్జనోత్సవాల ప్రక్రియను మంత్రి పొన్నం ప్రభాకర్ డీజీపీ సీవీ ఆనంద్, సీపీ సజ్జనర్, కలెక్టర్ ప్రియాంక అల, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌తో కలిసి విహంగ వీక్షణం చేశారు.

**గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ బడా గణేశుడు**

హుస్సేన్ సాగర్ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. డప్పు చప్పుళ్లు, భక్తుల ఆటపాటలు, నృత్యాలతో సందడి వాతావరణం నెలకొంది. హైదరాబాద్‌లో మొత్తం 114 నిమజ్జన కేంద్రాలు ఏర్పాటు చేశారు. నిమజ్జనం కోసం 14,840 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటికే 10వేలకు పైగా విగ్రహాలు పూర్తయ్యాయని సీపీ సజ్జనర్ తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా నిమజ్జనోత్సవం జరుగుతుందన్నారు. శనివారం ఉదయం లోపు అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తవుతుందని భావిస్తున్నట్టు చెప్పారు.





## ఆరు దేశాల రాయబారుల నుంచి ఆధారపత్రాలు స్వీకరించిన
# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



2లో

## సమర్థవంతమైన అటవీ నిర్వహణకు సామర్థ్య పెంపు
# ప్రాజెక్టు వర్క్‌షాప్ ప్రారంభం




**ప్రాంతాలవారీ అవసరాలు, స్థానిక పరిజ్ఞానానికి ప్రాధాన్యం ఇవ్వాలి: కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్**

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 25:
జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా) సహకారంతో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ‘సమర్థవంతమైన అటవీ నిర్వహణ కోసం సామర్థ్య పెంపు ప్రాజెక్టు’ వర్క్‌షాప్‌ను కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ శుక్రవారం న్యూఢిల్లీలో ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌లో మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, జైకా ఇండియా సీనియర్ ప్రతినిధి, వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అటవీ శాఖల ప్రతినిధులు, భారతీయ పరిశోధనా సంస్థలు, అటవీ రంగంలోని కేంద్ర శిక్షణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. 2లో

## 23 రోజుల్లో 6 వేల మీటర్లకు పైబడిన 20 పర్వత శిఖరాల అధిరోహణ

**చరిత్ర సృష్టించిన నిమాస్ పర్వతారోహక బృందం యాత్రను అభినందించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**




2లో

# సంపాదకీయం

## మానవుడిక మహనీయుడూ మాననీయుడు కాదా?

ప్రకృతిని జయించటం, అనుభవించటం అన్నవి మనిషి ఆలోచనలను 250 ఏళ్లపాటు తీవ్రంగా ప్రభావితం చేశాయి. చరాచర ప్రపంచంతో పాటు సమస్త జంతు, వృక్ష సంపద మనుషుల అవసరాలు, ఆనందాల కోసమే ఉందన్నట్లుగా పరిగణించటం పారిశ్రామిక విప్లవం తర్వాత కనీవినీ ఎరగని రీతిలో ఊపందుకుంది. హద్దులూ, అవధులూ లేకుండా మనిషి జైత్రయాత్ర ప్రకృతిపై సాగుతూనే ఉంటుందని ఎందరో శాస్త్రవేత్తలూ తత్వవేత్తలూ ప్రగతి గానాలు చేశారు. మరెందరో కవులూ, కళాకారులూ వాటితో గొంతు కలిపారు. 'మానవుడే మహనీయుడు.. శక్తియుతుడు.. యుక్తిపరుడు.. మానవుడే మాననీయుడు.. జీవకోటి సర్వములో శ్రేష్ఠతముడు.. మానవుడే మహనీయుడు.. మహనీయుడు..' అంటూ ప్రముఖ కవి ఆరుద్ర 1972లో బాలభారతం సినిమాలో రాసిన పాట దీన్నే గుర్తుచేస్తుంది. 'గ్రహరాశులనధిగమించి.. ఘనతారల పథం నుంచి.. గగనాంతర రోదసిలో.. గంధర్వగోళతతుల దాటి.. బొందితో భువికి తిరిగి రాగలిగే' ఘనశక్తి మనిషికే ఉందని గొప్పగానూ శ్లాఘించారు. 'మెదడన్నది మనకున్నది.. అదిసరిగా పనిచేస్తే.. విశ్వరహః పేటికా విపాటన జరగక తప్పదు' అని శ్రీశ్రీ మానవమేధ ఔన్నత్యానికీ, ఆధిక్యానికీ అక్షరరూపమిచ్చారు. సృష్టికి ప్రతిసృష్టి చేసే శక్తి మనిషి మెదడుకు ఉండటమే అద్భుతమని అనుకున్న దశ నుంచీ ఆ ప్రతిసృష్టిని చూసి భయపడే స్థితికి మనం చేరుకోవటం ఇప్పుడు సవాల్‌గా పరిణమించింది. కృత్రిమమేధ (ఏఐ)తో మనిషి తన ఆధిపత్యానికి తనే మరణశాసనం రాసుకుంటున్నట్లుగా భావించే విపరీత వ్యాఖ్యానాలతో పాటు ఆర్థికరంగంలో అది చూపించే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఆ సవాల్‌ను అంత తేలికగా తీసుకోలేం.

ఇప్పటివరకూ మనం శాస్త్రసాంకేతిక రంగంలో ఎన్నో విప్లవాలను చూశాం. అవన్నీ మనుషుల సౌకర్యాలను, సంతోషాలను గణనీయంగా పెంచి అంతేస్థాయిలో పర్యావరణాన్ని దెబ్బతీశాయి. అందుకే 1970ల నుంచి పర్యావరణ చైతన్యం క్రమేపీ బలపడి అభివృద్ధి పేరుతో, ప్రకృతిని జయించటం పేరుతో దేన్నైనా చేయొచ్చనే ధోరణికి బంధనాలు వేయటానికి ఎన్నో విధానాలు రూపొందాయి. మనుషులు భద్రంగా బతకటానికి అవసరమైన పర్యావరణం ఉండాలంటే పారిశ్రామిక యుగం కంటే ముందున్న భూ ఉష్ణోగ్రతలను రెండు డిగ్రీల సెల్సియస్ మించకుండా చూడాలని ప్యారిస్ వాతావరణ ఒప్పందం తీర్మానించటానికి కూడా ఈ నేపథ్యమే కారణం. గతంలోని శాస్త్ర సాంకేతిక విప్లవాలు ఏవీ మనుషుల నియంత్రణను దాటిపోయే ప్రమాదాన్ని తీసుకురాలేదు. అపరిమిత లాభాల కోసమూ, కంపెనీలు, దేశాల మధ్య ఆధిపత్యం కోసమూ శాస్త్రసాంకేతిక రంగాలను దుర్వినియోగం చేసి యుద్ధాలనూ పర్యావరణ విధ్వంసాలనూ కొనితెచ్చినా, అవసరమనుకున్నప్పుడు ఆ రంగాలను అదుపులో పెట్టగలిగే పరిస్థితి ఎంతో కొంత ఉండేది. ఏఐని అలా అదుపులో ఉంచే పరిస్థితి ఉండదనీ మనిషి అదుపాజ్ఞలను అది తోసిపుచ్చి, స్వయం నిర్ణయాలను తీసుకునే తీవ్ర ప్రమాదాన్ని కొట్టిపారేయలేమనే వ్యాఖ్యానాలు బలంగా వినపడుతున్నాయి. ఏఐ రంగంలో అగ్రగాములుగా ఉన్న నిపుణులు, కంపెనీల అధినేతల నుంచే ఇలాంటి భయాలు వెల్లడికావటంతో అంతర్జాతీయస్థాయిలో ఏఐపై నియంత్రణ ఉండాలనే భావన బలం పుంజుకుంటోంది. మానవ అస్తిత్వానికీ, మనిషి సహజశక్తులకూ భంగం కలగని రీతిలో ఏఐని కట్టడిచేయటానికి ప్రయత్నాలు జరగకపోతే కలిగే అనర్థాలు చాలా ఉంటాయి. ఇప్పటికే ఏఐ పేరుతో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. అగ్రశ్రేణి కంపెనీలే వరసపెట్టి లేఆఫ్‌లు ప్రకటిస్తున్నాయి.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) అంచనా ప్రకారం 40శాతం ఉద్యోగాలు (మరో అంచనా ప్రకారం అది 60శాతం వరకూ ఉండొచ్చు) ఏఐతో ప్రభావితం అయ్యే అవకాశం ఉంది. డేటా ఎంట్రీ, కస్టమర్ సర్వీస్, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్, లా, అకౌంటింగ్, మెడిసిన్, టీచింగ్, జర్నలిజం, గ్రాఫిక్ డిజైనింగ్-- కంటెంట్ క్రియేషన్, ట్రాన్స్‌లేషన్ లాంటి రంగాల్లో ఉద్యోగాల కోతలు తీవ్రంగా ఉంటాయి. టీచింగ్, జర్నలిజం లాంటి రెండు రంగాలను ఉదాహరణగా తీసుకుంటే ఏఐ ప్రభావం ఎలా ఉంటుందో తేలికగానే ఊహించొచ్చు. ఒక్క ఏఐ ట్యూటర్ వేలమంది టీచర్లు చేసే పనిని అతి తేలికగా చేయగలదు. విద్యార్థుల స్థాయినీ, వారు చేసే తప్పులనూ, వారు లేవనెత్తే ప్రశ్నలనూ నిమిషాల్లో గుర్తించగలదు. ప్రతి విద్యార్థికి సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాన్ని స్పష్టం చేయగలదు. ఇక జర్నలిజానికి అవసరమైన అనేక విషయాలను సంగ్రహపరచి పాఠకులకు అర్థమయ్యేరీతిలో కథనాలను తేలికగా తయారు చేస్తుంది. క్రీడా విశేషాలూ, ఫైనాన్షియల్ మార్కెట్లూ, ఆర్థిక వ్యవస్థకూ సంబంధించిన న్యూస్‌నూ, వీడియోలను అనుసరించి కావాల్సిన భాషల్లో లిఖిత రూపంలో ఇవ్వటమూ, అనువాదాన్ని అందించటమూ, వివిధ పరిణామాలనూ సంక్షిప్త-- దీర్ఘవార్తలుగా తీర్చిదిద్దటమూ, గణాంకాలనూ-- డేటానూ అవసరాలకు తగ్గట్టుగా విశ్లేషించి-- వర్గీకరించటమూ నిమిషాల్లో చేయగలగటంతో జర్నలిజంలో మానవవనరుల వినియోగంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది.

ఉద్యోగాలను దెబ్బతీయటం ఏఐ ఏ స్థాయిలో చేయగలదో ఇంకా పూర్తిగా స్పష్టం కావటం లేదు. గతంలోనూ కొత్త సాంకేతిక పరిజ్ఞానం వచ్చినప్పుడు దాని ప్రభావాన్ని అంచనా వేయటానికి చాలాకాలమే పట్టింది. క్యాపిటలిజంగా మనం పిలిచే ఆర్థిక వ్యవస్థలో మార్పులు అనూహ్యంగా వస్తాయి. మలుపులు కూడా అనూహ్యంగా ఉంటాయి. దాని సాధారణ స్వరూపమూ, నడవడిక గురించి అవగాహన ఉన్నా నిర్దిష్టంగా జరిగే మార్పులు ఎన్నో అంశాలపై ఆధారపడి ఉంటాయి. అయితే ఒకటి మాత్రం స్పష్టం. క్యాపిటలిజాన్ని దాని మానాన దాన్ని వదలివేస్తే విపరీత పర్యావరణ విధ్వంసానికీ, గుత్తాధిపత్యానికీ దారితీస్తుంది. ఏఐ కూడా ఇప్పుడు అదే బాటలో నడుస్తోంది. ఏఐకి ఎంతో కీలకమైన డేటా సెంటర్లు పర్యావరణంపై కలగచేసే ప్రతికూల వాతావరణం గురించి ఇప్పటికే పెద్ద చర్చ మొదలైంది. అమెరికాలోనే వాటిపై వ్యతిరేకత ఆరంభమైంది. కొన్నిచోట్ల స్థానిక ప్రభుత్వాలు వాటి ఏర్పాటును వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేస్తున్నాయి. రిపబ్లికన్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే ఇది కనపడుతోంది. ఇక ఏఐతో గుత్తాధిపత్యం మరింతగా పెరిగే అవకాశాన్ని ఏ విధంగానూ కొట్టేయలేం. ఏఐకి సంబంధించిన అయిదు పెద్ద కంపెనీలు ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 240 బిలియన్ డాలర్లను (రూ.23 లక్షల కోట్లు) సేకరించాయి. చరిత్రలో ఒక అయిదు కంపెనీలు స్వల్పకాలంలో ఇంత పెద్ద మొత్తంలో నిధుల సమీకరణ చేయలేదు.

గుత్తాధిపత్యంతో మార్కెట్‌పై అదుపు సంపాదించటానికి ఎంతగా అవకాశం ఉన్నా అది అన్ని సందర్భాల్లోనూ అనుకున్నట్లుగా సాగదు. పెద్ద కంపెనీల మధ్య పోటీని పూర్తిగా నివారించలేం. క్యాపిటలిజంలో ఉన్న మౌలిక లక్షణమే అది. కంపెనీలు గుత్తాధిపత్యంతో సంతృప్తి చెందితే ఐటీ విప్లవం వచ్చేది కాదు. ఈనాటి ఏఐ అభివృద్ధి అయ్యేదీ కాదు. అపరిమిత లాభాపేక్ష కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను సృష్టిస్తుంది. దీనికితోడు కొత్తవి సృష్టించాలనే మనుషుల తపన వల్ల ఏదో ఒక స్థాయిలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాలు ఊపిరిపోసుకుంటూనే ఉంటాయి. గుత్తాధిపత్యం అంటే పెద్ద కంపెనీల మధ్య సమానత్వం ఉన్నట్లు కాదు. వాటి మధ్య ఉన్న అసమానతలు కూడా పోటీకీ, అధిక లాభాన్వేషణకూ దారితీస్తాయి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం అనే అస్త్రంతోనే ప్రత్యర్థి కంపెనీలపై పైచేయి సాధించటానికి ప్రయత్నిస్తాయి. అయితే ఈ పోటీ ఏఐ యుగంలో హద్దులు దాటితే సృష్టికర్తల నియంత్రణే జారిపోయే ప్రమాదం ఉంటుంది. అదంటూ జరిగితే ఏ విపరిణామాలు తలెత్తుతాయో ఇప్పటికిప్పుడు ఊహించటం కష్టం. దీన్ని దృష్టిలో ఉంచుకునే ప్రముఖ భౌతికశాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ మనుషులు సృష్టించిన ఏఐ మానవ నియంత్రణలో ఉంటుందా? అని 2014లోనే ప్రశ్నించారు. కంప్యూటర్లు, ఇంటర్నెట్ ప్రధానంగా మనం ఇచ్చే ఆదేశాలను అమలుచేసేవనీ, ఏఐ మనుషుల నిర్ణయాలనే ప్రభావితం చేయగలదంటూ యూవాల్ నోవా హరారి చేసిన వ్యాఖ్యానంలో నిజం లేకపోలేదు. ఏఐ మీద విపరీతంగా ఆధారపడే మనం సమాచారాన్ని మొత్తం ఏఐ గుప్పిట్లో పెడుతున్నాం. మన భయాలు, కోరికలు, బలహీనతలు, భావోద్వేగాలను అర్థంచేసుకుని మన నిర్ణయాలను ప్రభావితం చేసే స్థాయికి ఏఐ చేరుకుంటోందనీ దీన్ని 'హ్యాకింగ్ హ్యూమన్స్'గా హరారి వ్యాఖ్యానించారు. మనుషులు తమ నిర్ణయాధికారాన్ని ఏఐకి అప్పగించుకుంటూ పోతే క్రమేపీ మేధోపరమైన వివేచనా శక్తులనే కోల్పోతారన్న భయాన్నీ హరారే వ్యక్తంచేశారు. మనుషులతో కాకుండా ఏఐతో ఉద్వేగ సంబంధాలను ఏర్పరచుకుంటే మానవ సామాజిక అస్తిత్వమే బలహీనపడుతుంది. సజీవ మనుషులతో సంబంధాలు సన్నగిల్లితే కళలూ, సాహిత్యాలూ చిన్నబోతాయి. దీంతో మానవ సారమే పలచబడిపోతుంది. మనిషి సజీవతత్వాన్ని తెలుసుకునే మార్గమే మూతపడిపోతుంది.హరారే లాంటి వాళ్లు ఏఐ ప్రమాదాల గురించి చెబుతున్న దానిపై ఎన్నో భేదాభిప్రాయాలు ఉన్నాయి. కానీ ఒక్క విషయం మాత్రం స్పష్టం. ఏఐతో ఉద్యోగాలు పోయి, నాలుగైదు కంపెనీల గుత్తాధిపత్యం పెరిగితే ఆదాయంలోనూ సంపదలోనూ అసమానతలు విపరీతంగా పెరిగిపోతాయి.

## 23 రోజుల్లో 6 వేల మీటర్లకు పైబడిన 20 పర్వత శిఖరాల అధిరోహణ

**చరిత్ర సృష్టించిన నిమాస్ పర్వతారోహక బృందం**
**యాత్రను అభినందించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
లద్దాఖ్‌లో ఇప్పటివరకు ఎవరూ అధిరోహించని, ఆరు వేల మీటర్లకు పైగా ఎత్తున్న 20 పర్వత శిఖరాలను కేవలం 23 రోజుల్లో అధిరోహించి చరిత్ర సృష్టించిన 'ఫస్ట్ అసెంట్ మౌంటెనీరింగ్ ఎక్స్‌పెడిషన్' బృందానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం ఘన స్వాగతం పలికారు.
లద్దాఖ్ పర్వత శ్రేణిలోని చామ్సర్--లుంగ్సర్, గ్యామా నాలా, చోకులా ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎవరూ అధిరోహించని 20 శిఖరాలను ఒకే యాత్రలో అధిరోహించడం ఇదే తొలిసారి. దిరాంగ్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ (నిమాస్)కు చెందిన 20 మంది నైపుణ్యం కలిగిన పర్వతారోహకులు ఈ సాహసయాత్రలో పాల్గొన్నారు. కల్నల్ రణవీర్ సింగ్ జమ్వాల్ బృందానికి నాయకత్వం వహించారు.

**పర్వతారోహకుల ధైర్యం ప్రశంసనీయం**
యాత్రా బృందంతో మాట్లాడిన రాజ్‌నాథ్ సింగ్, ఈ చారిత్రక విజయాన్ని సాధించడంలో పర్వతారోహకులు ప్రదర్శించిన ధైర్యం, సంకల్పం, పట్టుదలను ప్రశంసించారు. భారత పర్వతారోహణ ప్రతిభకు, సాహస క్రీడల్లో దేశ నాయకత్వానికి ఈ యాత్ర నిదర్శనమని పేర్కొన్నారు.
ఈ బృంద సభ్యులు యువతకు స్ఫూర్తిదాయకులని ఆయన అభివర్ణించారు. వారి విజయం పర్వతారోహణ రంగంలో నూతన ప్రమాణాలను నెలకొల్పిందన్నారు. దేశవ్యాప్తంగా యువ పర్వతారోహకులు సాహస యాత్రలు, అన్వేషణలవైపు అడుగులు వేసేందుకు ఈ ఘనత ప్రోత్సాహాన్నిస్తుందని చెప్పారు.

**ప్రపంచ పర్వతారోహణ పటంలో భారత్‌కు ప్రత్యేక స్థానం**
ఈ యాత్రలో అసాధారణ ప్రణాళిక, సాంకేతిక నైపుణ్యం, శారీరక దృఢత్వం, సమష్టి కృషి స్పష్టంగా కనిపించాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో పర్వతారోహణ చేయగల భారత్ సామర్థ్యాన్ని ఈ యాత్ర ప్రపంచానికి చాటిందని పేర్కొంది.
సరిహద్దుల్లో సాహసం, అన్వేషణ స్ఫూర్తిని ప్రోత్సహించడంతోపాటు భవిష్యత్తు తరాల పర్వతారోహకులకు ప్రేరణ కల్పించాలనే ఉద్దేశంతో ఈ యాత్రను నిర్వహించారు.
న్యూఢిల్లీలోని కర్తవ్య భవన్--2లో జరిగిన స్వాగత కార్యక్రమంలో రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్‌తోపాటు రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సమర్థవంతమైన అటవీ నిర్వహణకు సామర్థ్య పెంపు ప్రాజెక్టు వర్క్‌షాప్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

2025--26 నుంచి 2031--32 వరకు అమలు చేయనున్న ఈ సామర్థ్య పెంపు ప్రాజెక్టు ద్వారా మారుతున్న అటవీ, వన్యప్రాణుల నిర్వహణ అవసరాలకు అనుగుణంగా క్షేత్రస్థాయి అటవీ సిబ్బంది సామర్థ్యాలను మెరుగుపరచనున్నారు. వాతావరణ, పర్యావరణ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో సిబ్బంది నిర్వహిస్తున్న విభిన్న బాధ్యతలకు తగిన శిక్షణ అందించడం కూడా ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.
పరిశోధన, అభివృద్ధి వ్యవస్థలను బలోపేతం చేయడంతోపాటు శాస్త్రీయ అధ్యయనాల ఫలితాలను మెరుగైన శిక్షణ కార్యక్రమాలు, సుస్థిర అటవీ నిర్వహణ పద్ధతులుగా మార్చేందుకు ప్రాజెక్టు దోహదపడనుంది.
వర్క్‌షాప్ ప్రారంభ సమావేశంలో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ మాట్లాడుతూ అటవీ రంగంలో భారత్--జపాన్ దేశాల మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న సహకారంలో ఈ ప్రాజెక్టు ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవడం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం, అడవులపై ఆధారపడి జీవిస్తున్న ప్రజల జీవనోపాధికి మద్దతు అందించడంలో అటవీ సంపద కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.
క్షేత్రస్థాయి అటవీ సిబ్బంది కార్యనిర్వహణ, పరిపాలన సామర్థ్యాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రాంతాలవారీ పరిస్థితులకు అనుగుణంగా స్థానిక పరిజ్ఞానం, సవాళ్లను ప్రతిబింబించే సామర్థ్య పెంపు శిక్షణ మాడ్యూళ్లను రూపొందించాలని సూచించారు. తాజా శాస్త్రీయ విధానాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల ఆధారంగా ఆచరణాత్మక చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.
అటవీ అగ్నిప్రమాదాల నిర్వహణ ప్రపంచవ్యాప్తంగా ప్రధాన సవాలుగా మారిందని భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు. అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ, జీవవైవిధ్య పరిరక్షణ, వాతావరణ మార్పులపై చర్యల విషయంలో సాంకేతిక, క్షేత్రస్థాయి సామర్థ్యాలను పెంపొందించేందుకు ఈ ప్రాజెక్టులో విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు.
సామర్థ్య పెంపు కార్యక్రమాలు తరగతి గది శిక్షణకే పరిమితం కాకూడదని మంత్రి స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికతలు, క్షేత్రస్థాయిలో ఉత్తమ విధానాల అమలుపై ప్రధానంగా దృష్టి సారించడంతోపాటు స్థానిక సమాజాల పరిజ్ఞానం, అనుభవాలను కూడా సమీకరించాలని సూచించారు.

## 'బ్రహ్మోస్'తో పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులు: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

నోయిడా: ఉత్తర్‌ప్రదేశ్‌లో తయారవుతున్న బ్రహ్మోస్ క్షిపణులతో దాయాది పాకిస్థాన్ నిద్రలేని రాత్రులు గడుపుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అమేఠీలో తయారవుతున్న ఏకే-203 రైఫిళ్లు మావోయిస్టులు, ఉగ్రవాదులను బెంబేలెత్తిస్తున్నాయని వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు స్థావరాలను నాశనం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నోయిడాలో నిర్వహించిన ఉత్తర్‌ప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. 2017 తర్వాత భాజపా హయాంలో యూపీ అద్భుత ప్రగతి సాధిస్తోందన్నారు.
ప్రధాని మోదీ సారథ్యంలో భారత్ గణనీయమై ఆర్థిక వృద్ధి సాధిస్తోందన్న అమిత్ షా.. ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ, ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేనప్పటికీ స్థిరమైన వృద్ధిరేటు సాధిస్తున్నామన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను ఉన్నత స్థితికి చేర్చే లక్ష్యంగాలో భాగంగానే.. మారిషస్, యూఏఈ, ఆస్ట్రియా, యూకే, ఒమన్, న్యూజిలాండ్, యూరోపియన్ యూనియన్ తదితర దేశాలతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. యూపీలో అమలు చేస్తున్న 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్' విధానాన్ని అమిత్ షా అభినందించారు. గతంలో ఇక్కడి ప్రజలు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లేవారని.. కానీ, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత పరిస్థితులు మారాయన్నారు. గతంలో నేరపూరిత వాతావరణం ఉన్న రాష్ట్రం.. ఇప్పుడు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో రక్షణ రంగం, వాహన ఉత్పత్తి, వైద్యపరికరాల తయారీ వైపు దూసుకెళ్తోందని కితాబిచ్చారు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున (సెప్టెంబర్ 25) ప్రధాని మోదీ 'మేక్ ఇన్ ఇండియా' నినాదం తీసుకొచ్చినట్లు అమిత్ షా గుర్తు చేశారు.

## గొట్టా బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

హీరమండలం: వంశధార నదిపై నిర్మించిన గొట్టా బ్యారేజ్ వద్ద వరద ప్రవాహం పెరగడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసి సైరన్ మోగించారు. బ్యారేజ్ పూర్తి నీటి మట్టం 0.6619 టీఎమ్‌సీలుగా కాగా.. ప్రస్తుత నీటి మట్టం 0.2404 టీఎమ్‌సీలుగా ఉంది. 4 గేట్లను 60 సెం.మీ, 15 గేట్లను 80 సెం.మీ మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నది దిగువకు 40,079 క్యూసెక్కుల ప్రవాహం ఉండగా, ఇన్ ఫ్లో 36,690 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 40,079 క్యూసెక్కులుగా నమోదైంది. ఎడమ, కుడి కాలువలు మూసివేసి ఉంచారు. వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో వంశధార పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## బాలాపూర్ లడ్డూకు రికార్డు ధర

మొదటిపేజీ తరువాయి

భగవంతుడు సుఖసంతోషాలను అందించారనే నమ్మకంతో మరుసటి ఏడాదితో పాటు 1998, 2004, 2008లలోనూ ఆయన పోటీ పడి దక్కించుకున్నారు. లడ్డూ వేలంలో పాల్గొనేందుకు 15 ఏళ్ల పాటు స్థానికులకే అవకాశం కల్పించిన ఉత్సవ సమితి.. ఆ తర్వాత బయట వ్యక్తులనూ అనుమతించింది. అలా 2009లో సరిత అనే మహిళ రూ.5.10 లక్షలకు సొంతం చేసుకున్నారు. ఇప్పటివరకు 31 సార్లు వేలం వేయగా.. 2020లో కరోనా నేపథ్యంలో వేలం వేయకుండా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అందజేశారు. 2024లో కొలను శంకర్‌రెడ్డి రూ.30.01లక్షలకు, గతేడాది లింగాల దశరథ్‌గౌడ్ రూ.35 లక్షలకు దక్కించుకున్నారు.

## వ్యవసాయ రంగంలో సీఎస్ఆర్ సహకారానికి పరిశ్రమలతో ఐకార్ భాగస్వామ్యాలను సులభతరం చేసిన అగ్రిఇన్నోవేట్ ఇండియా

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 25:**
అగ్రిఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ 15వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం), 71వ బోర్డు సమావేశం సెప్టెంబరు 24న న్యూఢిల్లీలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐకార్), మూడు పారిశ్రామిక సంస్థల మధ్య అవగాహన ఒప్పందాలు కుదిరాయి.
పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, వెంకటేశ్వర హ్యాచరీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎవరెస్ట్ ఇన్‌స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలతో ఐకార్ కుదుర్చుకున్న ఈ అవగాహన ఒప్పందాలకు అగ్రిఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ సహకారం అందించింది.
వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ప్రజలకు ప్రయోజనం కలిగించే కార్యక్రమాల అమలుకు పారిశ్రామిక సంస్థల కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను వినియోగించుకోవడం ఈ భాగస్వామ్యాల ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఐకార్ డైరెక్టర్ జనరల్, అగ్రిఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ ఎం.ఎల్. జాట్, ఐకార్ కార్యదర్శి, అగ్రిఇన్నోవేట్ వైస్ చైర్మన్ జ్ఞానేంద్ర త్రిపాఠి, ఐకార్ ఆర్థిక సలహాదారు సందీప్ సర్కార్, అగ్రిఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ సీఈఓ డాక్టర్ ప్రవీణ్ మాలిక్, సంస్థ బోర్డు సభ్యులు, అగ్రిఇన్నోవేట్ బృందం, ఐకార్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.
ఈ భాగస్వామ్యాల ద్వారా సుస్థిర వ్యవసాయ--ఆహార వ్యవస్థలు, వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయం, సహజ వనరుల నిర్వహణ, జీవనోపాధుల మెరుగుదల, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, మహిళలు--యువత సాధికారత వంటి ప్రాధాన్య రంగాల్లో కార్యక్రమాలు చేపట్టనున్నారు.
వ్యవసాయ స్టార్టప్‌లు, ఇంక్యుబేషన్, గ్రామీణ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, డిజిటల్ ఆవిష్కరణలు, సామర్థ్య వికాసం, పోషకాహార ఆధారిత వ్యవసాయం, బయోఫోర్టిఫికేషన్, ఆహార శుద్ధి, విలువ ఆధారిత సరఫరా వ్యవస్థల అభివృద్ధి, వ్యవసాయ యాంత్రీకరణ, విద్య--విజ్ఞాన భాగస్వామ్యాలు, 'వన్ హెల్త్'తోపాటు పరస్పరం అంగీకరించిన ఇతర రంగాల్లోనూ కలిసి పనిచేయనున్నారు.
భారత వ్యవసాయ పరిశోధనా మండలికి చెందిన అగ్రిఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ వ్యవసాయ వ్యాపారం, ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞాన వాణిజ్యీకరణతోపాటు సీఎస్ఆర్ నిధుల సమీకరణ విభాగంగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

## ఆరు దేశాల రాయబారుల నుంచి ఆధారపత్రాలు స్వీకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
ఫిన్లాండ్, వియత్నాం, మెక్సికో, ఎస్టోనియా, యూరోపియన్ యూనియన్, బెల్జియం దేశాలకు చెందిన రాయబారులు తమ నియామక ఆధారపత్రాలను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించారు. రాష్ట్రపతి భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి వారి ఆధారపత్రాలను స్వీకరించారు.
ఆధారపత్రాలు సమర్పించిన రాయబారులు:
1. మిక్కో కివికోస్కి --- ఫిన్లాండ్ రాయబారి
2. త్రిన్హ్ మిన్ మాన్ --- సోషలిస్ట్ రిపబ్లిక్ ఆఫ్ వియత్నాం రాయబారి
3. పెడ్రో బ్లాంకో పెరెజ్ --- మెక్సికో రాయబారి
4. క్రిస్టి కరెల్సోన్ --- రిపబ్లిక్ ఆఫ్ ఎస్టోనియా రాయబారి
5. జీన్-ఎరిక్ పాకెట్ --- యూరోపియన్ యూనియన్ రాయబారి
6. సోఫీ కార్ల్‌షాసెన్ --- బెల్జియం రాజ్య రాయబారి

ఈ కార్యక్రమం రాష్ట్రపతి భవన్‌లో అధికారికంగా జరిగింది.

## దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలు.. పలుచోట్ల జలఫిరంగుల ప్రయోగం



దిల్లీ: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై ఇద్దరు ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాల నేపథ్యంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్ష కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) దేశవ్యాప్తంగా పలుచోట్ల నిరసనలు చేపట్టింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ నేతలు నినాదాలు చేశారు. ఈ క్రమంలో దిల్లీలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు బారికేడ్లను తొలగించుకొని ఎన్నికల కమిషన్ కార్యాలయం వైపు దూసుకెళ్లారు. పోలీసులు వారిని అడ్డుకొని నిర్బంధించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ప్రజాస్వామ్యం నాశనమవుతుంటే చూస్తూ కూర్చోబోమని దిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ అన్నారు.
అంతకుముందు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రూపంలో ఉన్న మాస్కులను ధరించి.. యూత్ కాంగ్రెస్ నేతలు దిల్లీలో ఆందోళన చేపట్టారు. ఆందోళనల నేపథ్యంలో అస్సాం కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్‌ను పోలీసులు నిర్బంధించారు. బిహార్ రాజధాని పట్నా, చండీగఢ్‌లో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు జలఫిరంగులు ప్రయోగించారు. ఇదే తరహా ఆందోళనలు కోల్‌కతా, జమ్మూ తదితర ప్రాంతాల్లోనూ జరిగాయి.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం సెప్టెంబర్ 26,2026

www.trinetnews.com

# వ్యాపారుల సంక్షేమం, డిజిటల్ సాధికారతపై జాతీయ బోర్డు సమీక్ష

- **జీఎస్టీ సమస్యలు, రుణ సదుపాయాలు, ఎగుమతుల ప్రోత్సాహంపై చర్చ**
- **హైదరాబాద్, జైపూర్‌లలో డిజిదుకాణ్‌తో 19 వేల మంది రిటైలర్ల అనుసంధానం**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:** వ్యాపారుల సంక్షేమం, వ్యాపార నిర్వహణ సౌలభ్యం, డిజిటల్ సాధికారత, ఆర్థిక వనరుల లభ్యత, కేంద్ర--రాష్ట్ర సమన్వయం, ఎగుమతుల ప్రోత్సాహం తదితర అంశాలపై జాతీయ వ్యాపారుల సంక్షేమ బోర్డు (ఎన్‌టీడబ్ల్యూబీ) సమీక్షించింది. బోర్డు 11వ సమావేశాన్ని న్యూఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో హైబ్రిడ్ విధానంలో నిర్వహించారు. జీఎస్టీ, ఎంఎస్‌ఎంఈలు, వ్యాపారుల ఫిర్యాదుల పరిష్కారం, డిజిటల్ వేదికలు, రిటైలర్లు, తయారీదారులు, ఎగుమతిదారులు, సేవల రంగ ప్రతినిధులకు సంస్థాగత సహకారాన్ని బలోపేతం చేయడంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.




### జీఎస్టీ విధానాల సరళీకరణకు ప్రతిపాదనలు

జీఎస్టీ హేతుబద్ధీకరణ, రీఫండ్‌లలో ఆలస్యం, సుదీర్ఘ ఆడిట్ ప్రక్రియ, క్షమాభిక్ష పథకాలు, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) లోపాలు, పెండింగ్ అప్పీళ్ల పరిష్కారం తదితర అంశాలను సభ్యులు ప్రస్తావించారు. వ్యాపారులకు సంబంధించిన ప్రతినిధులను ఎంఎస్‌ఎంఈ సౌకర్య కమిటీల్లో చేర్చాలని సూచించారు. రుణ దరఖాస్తులను 30 రోజుల్లో పరిష్కరించేలా కేంద్రీకృత రుణ పోర్టల్‌ను ఏర్పాటు చేయడం, సిబిల్ స్కోర్ విధానంలో సంస్కరణలు తీసుకురావడం, వ్యాపారుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేయడంపై చర్చించారు.

### వ్యాపారులకు రుణ చెల్లింపుల్లో వెసులుబాటు

ప్రభుత్వ కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించడం, సాంకేతిక కారణాలతో విధించే జరిమానాల నుంచి రక్షణ కల్పించడం, వ్యాపారాలు మందగించే కాలంలో రుణ వాయిదాల చెల్లింపులకు వెసులుబాటు ఇవ్వడం వంటి సంక్షేమ చర్యలను సభ్యులు ప్రతిపాదించారు. డిజిటల్ సాధికారతలో భాగంగా ఓఎన్‌డీసీ, డిజిదుకాణ్ సేవలను జిల్లా స్థాయికి విస్తరించడం, నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామికవేత్తల సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయడం, ఫిర్యాదుల పరిష్కారానికి పోష్ సెల్స్, సైబర్ మోసాల పరిష్కార వ్యవస్థలను బలోపేతం చేయడంపై చర్చ జరిగింది.

### ఎగుమతుల్లో వ్యాపారులు, ఎంఎస్‌ఎంఈల భాగస్వామ్యం

ఎగుమతి అవకాశాలపై వ్యాపారులు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల్లో అవగాహన పెంచాలని బోర్డు సూచించింది. ఎగుమతులకు అవసరమైన సంస్థాగత సహకారాన్ని బలోపేతం చేసి, భారత్‌ను అంతర్జాతీయంగా పోటీతత్వం కలిగిన వాణిజ్య దేశంగా తీర్చిదిద్దాలని పేర్కొంది. రంగాలవారీ సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి నిర్మాణాత్మక విధాన సిఫార్సులు అందించేందుకు ప్రత్యేక కమిటీలు, కార్యబృందాలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని సభ్యులు ప్రస్తావించారు.

### 40 వేల నిబంధనల సరళీకరణ

జాతీయ వ్యాపారుల సంక్షేమ బోర్డు చైర్మన్ సునీల్ జె. సింఘీ సమావేశానికి అధ్యక్షత వహించారు. వ్యాపారుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంస్కరణలను ఆయన వివరించారు. జన్ విశ్వాస్ చట్టం ద్వారా 40 వేల నిబంధనలను హేతుబద్ధీకరించినట్లు తెలిపారు. మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, తమిళనాడులో రాష్ట్ర వ్యాపారుల సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేశారని చెప్పారు. గోవా, తెలంగాణ నుంచి కూడా బోర్డుల ఏర్పాటుకు లిఖితపూర్వక ధ్రువీకరణలు అందినట్లు వెల్లడించారు. జిల్లా సహాయ కేంద్రాల ఏర్పాటు పురోగతిని సమీక్షించారు. కేంద్ర--రాష్ట్ర సమన్వయాన్ని బలోపేతం చేసేందుకు వరుసగా 100 వర్చువల్ సమావేశాలు విజయవంతంగా నిర్వహించినట్లు సింఘీ తెలిపారు. స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో జూన్ 29న భామాషా జయంతిని 'రాష్ట్రీయ వ్యాపారి దివస్'గా నిర్వహించడం, డెహ్రాడూన్, ఇండోర్‌లో వ్యాపారి సంవాద్, చండీగఢ్, ఇండోర్‌లో తిరంగా యాత్ర కార్యక్రమాలను ప్రస్తావించారు.

### డిజిదుకాణ్‌తో కిరాణా దుకాణాల డిజిటలీకరణ

తదుపరి తరం జీఎస్టీ 2.0 సంస్కరణలు, ఓఎన్‌డీసీ అనుసంధానం, డిజిదుకాణ్ విస్తరణపై కూడా సమావేశంలో చర్చించారు. ఓఎన్‌డీసీ చేపట్టిన బీ2బీ కొనుగోళ్లు, కిరాణా దుకాణాల డిజిటలీకరణ కార్యక్రమమైన డిజిదుకాణ్ ద్వారా ఒకే ఆర్డరింగ్ వేదికపై సరుకులను కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్, జైపూర్‌లలో 19 వేలకుపైగా రిటైలర్లు ఈ వేదికను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

### 2027 నుంచి వినియోగదారుల రక్షణ సవరణలు

సమావేశ ప్రారంభంలో పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డీపీఐఐటీ) డైరెక్టర్ యువరాజ్ రవీంద్ర పాటిల్ సభ్యులకు స్వాగతం పలికారు. బోర్డు కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, డీపీఐఐటీ నిర్వహించే వీడియో సమావేశాలపై మరింత ప్రచారం కల్పించాలని కోరారు. జీవన సౌలభ్యాన్ని పెంచే లక్ష్యంతో రూపొందిస్తున్న వినియోగదారుల రక్షణ (సవరణ) బిల్లు--2026ను 2027 జనవరి 1 నుంచి అమల్లోకి తీసుకురావాలని ప్రతిపాదించినట్లు సమావేశంలో వెల్లడించారు. భారత్--బ్రిటన్ సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సీఈటీఏ), ఎగుమతుల ప్రోత్సాహంపైనా చర్చించారు. వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో భాగంగా వ్యాపారులు, వారి ఉద్యోగుల సంక్షేమం, సాధికారత కోసం విధానపరమైన సహకారం, డిజిటల్ సాధికారత, సామాజిక భద్రత, కేంద్ర--రాష్ట్ర సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశం నిర్ణయించింది.

# క్రియాశీల గెలాక్సీల శక్తి రహస్యాలను ఛేదించనున్న బ్లేజార్ల ఎక్స్‌రే సంకేతాలు

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:** అత్యధిక శక్తివంతమైన రేడియేషన్‌ను విడుదల చేసే బ్లేజార్లను ఖగోళ శాస్త్రవేత్తలు పరిశీలించి, వాటిలో ఎక్స్‌రే ఉద్గారాల మూలాలకు సంబంధించిన కొత్త సంకేతాలను గుర్తించారు. ఈ పరిశోధన ద్వారా బ్లేజార్ల చుట్టూ ఉండే అత్యంత తీవ్రమైన భౌతిక పరిస్థితులతోపాటు క్రియాశీల గెలాక్సీలు శక్తిని ఎలా పొందుతున్నాయనే అంశంపై మరింత అవగాహన ఏర్పడనుంది.


విశ్వంలో అత్యంత శక్తివంతమైన బ్లేజార్లు

విశ్వంలో అత్యంత శక్తివంతమైన ఖగోళ వస్తువుల్లో బ్లేజార్లు ముఖ్యమైనవి. వీటి కేంద్రాల్లో ఉండే అత్యంత భారీ కృష్ణబిలాలు (సూపర్ మాసివ్ బ్లాక్ హోల్స్) క్రియాశీల గెలాక్సీలకు శక్తిని అందిస్తాయి. పదార్థం కృష్ణబిలం వైపు ప్రయాణించే సమయంలో అపారమైన శక్తి విడుదలవుతుంది. అదే సమయంలో అత్యంత వేగంగా కదిలే కణాల శక్తివంతమైన జెట్‌లు దాదాపు నేరుగా భూమివైపు ప్రసరిస్తాయి. అందువల్ల బ్లేజార్లు అసాధారణంగా ప్రకాశవంతంగా కనిపిస్తాయి.

వీటిలో 'టీఈవీ బ్లేజార్లు' అత్యంత ప్రత్యేకమైనవి. ఇవి టెరా ఎలక్ట్రాన్ వోల్ట్ స్థాయి వరకు చేరుకునే అత్యధిక శక్తిగల గామా కిరణాలను విడుదల చేస్తాయి.

నాలుగు బ్లేజార్లపై అధ్యయనం

బ్లేజార్ల నుంచి వెలువడే శక్తివంతమైన జెట్‌లు భూమివైపే ఉండటంతో వాటి ఎక్స్‌రే స్పెక్ట్రమ్‌లో జెట్‌ల ఉద్గారాలే ప్రధానంగా కనిపిస్తాయి. దీంతో కృష్ణబిలం చుట్టూ ఉండే అక్రీషన్ డిస్క్ వంటి గెలాక్సీలోని ఇతర ప్రాంతాల నుంచి వెలువడే రేడియేషన్‌ను గుర్తించడం కష్టమవుతోంది.



ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖకు చెందిన స్వయంప్రతిపత్తి సంస్థ---నైనిటాల్‌లోని ఆర్యభట్ట పరిశీలనాత్మక విజ్ఞాన పరిశోధనా సంస్థ (ఏరీస్) శాస్త్రవేత్తలు నాలుగు బ్లేజార్లను అధ్యయనం చేశారు. అత్యధిక శక్తి రేడియేషన్‌ను విడుదల చేసే ఎంఆర్‌కే 421, ఎంఆర్‌కే 501, పీజీ 1553o113, పీకేఎస్ 2155-304 బ్లేజార్లను పరిశీలించారు. పరిశోధకులు రియా భౌమిక్, అలోక్ సి. గుప్తా నాసాకు చెందిన నైసర్, న్యూస్టార్ అంతరిక్ష టెలిస్కోపుల సమాచారాన్ని ఉపయోగించి వీటి ఎక్స్‌రే రేడియేషన్‌ను విశ్లేషించారు.

### 13 ఎక్స్‌రే పరిశీలనల విశ్లేషణ

నాలుగు టీఈవీ బ్లేజార్లకు సంబంధించిన 13 ఎక్స్‌రే పరిశీలనలను శాస్త్రవేత్తలు విశ్లేషించారు. నైసర్ టెలిస్కోప్ తక్కువ శక్తిగల ఎక్స్‌రేలను పరిశీలించగా, న్యూస్టార్ అధిక శక్తి పరిధిలోని ఎక్స్‌రేలను నమోదు చేసింది. ఈ రెండు టెలిస్కోపుల సమాచారాన్ని కలిపి విశ్లేషించడం ద్వారా బ్లేజార్ల ఎక్స్‌రే ఉద్గారాలపై విస్తృత అవగాహన పొందగలిగారు. చాలావరకు ఎక్స్‌రే స్పెక్ట్రమ్‌లను సాధారణ బ్లేజార్ ఉద్గార నమూనాతో వివరించగలిగారు. అయితే ఎంఆర్‌కే 421, ఎంఆర్‌కే 501లకు సంబంధించిన కొన్ని పరిశీలనల్లో తక్కువ ఎక్స్‌రే శక్తుల వద్ద అదనపు ఉద్గార భాగాన్ని గుర్తించారు. ఆ సమయంలో ఈ రెండు బ్లేజార్లు మధ్యస్థ లేదా తక్కువ క్రియాశీల స్థితిలో ఉన్నట్లు తేలింది.

### అక్రీషన్ డిస్క్ నుంచి ఎక్స్‌రే ఉద్గారాలు!

ఈ రెండు బ్లేజార్లు తక్కువ క్రియాశీల స్థితిలో ఉన్నప్పుడు జెట్‌ల ఉద్గారాలతోపాటు కృష్ణబిలం చుట్టూ ఉన్న అక్రీషన్ డిస్క్ నుంచి వెలువడిన రేడియేషన్ కూడా ఎక్స్‌రే స్పెక్ట్రమ్‌కు తోడై ఉండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.

ఎంఆర్‌కే 421లో ఇటువంటి ఆధారాలు గతంలోనూ కనిపించగా, ఎంఆర్‌కే 501లో అక్రీషన్ డిస్క్ ప్రభావానికి సంబంధించిన సంకేతాలు కనిపించడం ఇదే తొలిసారి. అయితే ఈ అంశాన్ని నిర్ధారించేందుకు మరిన్ని పరిశీలనలు అవసరమని శాస్త్రవేత్తలు తెలిపారు.

ఎంఆర్‌కే 421 ఎక్స్‌రే స్పెక్ట్రమ్‌లో ఒక నిర్దిష్ట శక్తి వద్ద స్వల్ప అదనపు శిఖరాన్ని కూడా గుర్తించారు. దీనికి కచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. టెలిస్కోప్ పరికరం లేదా నేపథ్య ప్రభావాలతో దీనికి సంబంధం ఉండవచ్చని పరిశోధకులు పేర్కొన్నారు.

# రైతుల సంక్షేమం, సాగునీటి రంగానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 24:** రైతుల సంక్షేమం, సాగునీటి రంగానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కోరిన వెంటనే రాష్ట్రానికి నీరు విడుదల చేసేందుకు అంగీకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

సాగునీటి విషయంలో ప్రస్తుతం తలెత్తిన పరిస్థితులు భవిష్యత్తులో రాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమాచార లోపం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు తదితర వివరాలను ప్రతిరోజూ మీడియాకు తెలియజేయాలని సూచించారు. తద్వారా రైతులు, ప్రజలకు నీటి పరిస్థితిపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని తెలిపారు. సాగునీటి పంపిణీలో వారబంధీ విధానాన్ని రైతులకు ముందుగానే వివరించి, అందుకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళిక చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితులను తెలియజేయాలన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నీటి లభ్యతకు అనుగుణంగా సాగునీటి సరఫరాను కొనసాగించాలని అన్నారు.

నీటి విడుదలకు సంబంధించి ఇరిగేషన్ అధికారులు ఏవైనా ఆదేశాలు లేదా నిర్ణయాలు తీసుకున్నప్పుడు వాటిని వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని మంత్రి సూచించారు. అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, రైతుల మధ్య నిరంతర సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని, సమాచార లోపాలను పూర్తిగా తొలగించడం ద్వారా సాగునీటి నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# చిన్నారి హర్షితకు స్కూటీ అందజేత




**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**

హాలియా: శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా లక్కీ కూపన్‌లో గెలుపొందిన చిన్నారి హర్షితకు స్కూటీని కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు. శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా లక్కీ కూపన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో చిన్నారి హర్షిత విజేతగా నిలవడంతో ఆమెకు స్కూటీని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు హర్షితను అభినందించారు. కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ కమిటీ సభ్యులు బచ్చు సతీష్, పొట్టుముత్తు వెంకటేష్ గుప్తా, పోలిశెట్టి మహేష్, నోముల మహేష్, కర్నాటి గురునాథం, ఉప్పల శ్రీనివాస్, పగిడిమర్రి వెంకటేష్, నోముల నరేష్, పొట్టుముత్తు మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సాహితి ఇన్‌ఫ్రా కేసులో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి ఈడీ సమన్లు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:** సాహితి ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి ఈడీ సమన్లు జారీ చేసింది.

ఈనెల 27వ తేదీన హాజరు కావాలంటూ ఈడీ ఆదేశించింది. సాహితి ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌పై మనీలాండరింగ్ కేసు నమోదైన నేపథ్యంలో ఈ కేసు దర్యాప్తులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి ఈడీ సమన్లు జారీ చేసింది.

ఎమ్మెల్యే బ్యాంక్ ఖాతాల ద్వారా సాహితి ఇన్‌ఫ్రా నుంచి రూ. 2. 1 కోట్లు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయలేదంటూ కొనుగోలుదారుల ఫిర్యాదులు చేశారు. దీనిపై తెలంగాణ పోలీసులు ఎఫ్ఐఆర్‌ల నమోదు చేశారు. దాని ఆధారంగా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. సాహితి ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో రూ. 842 కోట్ల మోసం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రీ-లాంచ్ ఆఫర్ల పేరుతో కొనుగోలుదారుల నుంచి భారీగా నిధుల సేకరించింది.

నిధులను సొంత, కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు 56 బ్యాంక్ ఖాతాలను ఈడీ ఫ్రీజ్ చేసింది. గతంలో రూ. 161 కోట్ల విలువైన ఆస్తులు కూడా అటాచ్ చేసింది. సంస్థ ఎండీ లక్ష్మీనారాయణను 2024 లో అరెస్ట్ చేశారు.

# తార్నాకలో శ్రీరామ్ వెంకటేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు..





### ప్రధాని మోదీ ప్రజాసేవా స్ఫూర్తితో 'తార్నాక సేవా-25..

**తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవా స్ఫూర్తితో బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇంటలెక్చువల్ సెల్ కన్వీనర్ శ్రీరామ్ వెంకటేష్ ఆధ్వర్యంలో తార్నాకలో 'తార్నాక సేవా-25' కార్యక్రమం కొనసాగుతోంది. ప్రజలకు ఉపయోగపడే విధంగా విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర రంగాల్లో సేవా కార్యక్రమాలను చేపడుతూ శ్రీరామ్ స్థానికంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 8వ సేవా కార్యక్రమంగా చిన్నారులు, విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, విద్యా సామగ్రిని అందించి వారి చదువుకు శ్రీరామ్ ప్రోత్సాహం కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే ప్రధాన ఆధారమని, ఆర్థిక పరిస్థితులు చదువుకు ఆటంకంగా మారకూడదనే ఉద్దేశంతో విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి తార్నాకతో పాటు దేశానికి గర్వకారణంగా నిలవాలని శ్రీరామ్ ఆకాంక్షించారు. అనంతరం 'తార్నాక సేవా-25' లో భాగంగా 9వ, 10వ సేవా కార్యక్రమాలుగా ఉచిత ఆరోగ్య, కంటి వైద్య శిబిరాలను నిర్వహించనున్నారు. శ్రీరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న శిబిరాల్లో స్థానికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహిస్తారు. అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలు అందించే ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా వృద్ధులు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచడం, అవసరమైన వారికి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం తన సేవా కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని, వృద్ధులకు మెరుగైన కంటి చూపు అందాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య, కంటి పరీక్షల కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని తార్నాక ప్రజలకు నిరంతరం సేవలు అందించాలనే సంకల్పంతో 'తార్నాక సేవా-25' ను రూపొందించినట్లు శ్రీరామ్ తెలిపారు. మొత్తం 25 సేవా కార్యక్రమాలను నిర్వహించే లక్ష్యంతో ఇప్పటికే పలు కార్యక్రమాలను పూర్తి చేశామని, మిగిలిన కార్యక్రమాలను కూడా దశలవారీగా కొనసాగిస్తామని చెప్పారు. విద్యార్థులకు విద్యా సహాయం, ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం ద్వారా సామాజిక బాధ్యతను నిర్వర్తించేందుకు కృషి చేస్తున్నట్లు శ్రీరామ్ పేర్కొన్నారు. తార్నాక ప్రజలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, ఉచిత ఆరోగ్య, కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

# ప్రియమైన క్రీడాకారులకు,




2026లో జరగనున్న 36వ జూనియర్ జాతీయ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు తెలంగాణ జట్టు సెప్టెంబరు 26, 2026న దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లో నాసిక్‌కు బయలుదేరనుంది. రైలు: దేవగిరి ఎక్స్‌ప్రెస్ బోర్డింగ్ స్టేషన్: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌రిపోర్టింగ్ సమయం: ఉదయం 11:45 గంటలకు తప్పనిసరిగాక్రీడాకారులందరూ నిర్ణీత సమయానికి రిపోర్ట్ చేయాలి. రైలు బయలుదేరడానికి ముందు హాజరు నమోదు, బోర్డింగ్ ప్రక్రియలను పూర్తి చేయాల్సి ఉన్నందున ఆలస్యంగా వచ్చే వారిని అనుమతించరు. బెడ్డింగ్: వసతి ప్రదేశంలో ప్రాథమిక బెడ్డింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. అవసరమైతే క్రీడాకారులు తమ సొంత బెడ్డింగ్‌ను తీసుకురావచ్చు. క్రీడాకారులందరూ మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలను తప్పనిసరిగా తీసుకురావాలి. క్రీడాకారులు పూర్తి స్పోర్ట్స్ కిట్, వ్యక్తిగత అవసరాలకు సంబంధించిన వస్తువులు, అవసరమైన గుర్తింపు పత్రాలను వెంట తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ అవసరమైన ఏర్పాట్లు చేసుకొని సమయపాలన పాటించాలని కోరుతున్నాము.

-- ప్రదీప్ రెడ్డి
జట్టు కోచ్

# 22 ఏ జీవో సవరణ పై ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**మల్కాజిగిరి లో కాంగ్రెస్ పార్టీ నేతల సంబరాలు**



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ ( నిషేధిత భూముల జాబితా ) నియమాలను సవరిస్తూ సామాన్య ప్రజలు, ఆస్తి యజమానులకు భారీ ఊరటనిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేయడం పట్ల శుక్రవారం మల్కాజిగిరి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. సాంకేతిక కారణాల వల్ల , రెవెన్యూ రికార్డుల లోపాల వల్ల ఈ నిషేధిత జాబితాలో చిక్కుకున్న వేలాది మంది ప్లాట్లు, ఇళ్లు, ఫ్లాట్ల యజమానుల సమస్యను పరిష్కరించినందుకు ప్రజల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ యాదవ్, బి.కే శ్రీనివాస్, జీ ఎన్ వీ సతీష్, ఎస్ ఆర్ ప్రసాద్, పిట్ల శ్రీనివాస్, సిరిగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.
ఈ తాజా సవరణ ద్వారా అధికారిక అనుమతులు ఉన్న ఆస్తులకు రిజిస్ట్రేషన్ అవకాశం ఉంటుంది. జిహెచ్ఎంసి,హెచ్ఎండిఏ, డీటీసీపీ, వంటి చట్టబద్ధమైన ప్లానింగ్ సంస్థల నుండి లేఅవుట్ లేదా నిర్మాణ అనుమతులు ఉన్న ఆస్తులు 22ఏ పరిధిలో ఉన్నప్పటికీ, వాటి రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అనుమతులు పొందిన తర్వాత జరిగిన లావాదేవీలకు సంబంధించిన లింక్ డాక్యుమెంట్లను సమర్పిస్తే ఈ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు, ఈ వివాదాలను త్వరితగతిన పరిష్కరించేందుకు కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన నేతృత్వంలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి,
ఈ భూముల్లో జరిగిన అక్రమాలపై విచారణకు ఆదేశించారు. హైదరాబాద్ చుట్టుపక్కల రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లోని దాదాపు ఒక లక్ష మందికి పైగా ఆస్తి యజమానులకు
ఈ నిర్ణయం ద్వారా శాశ్వత ఊరట లభించనుంది. వీటితో పాటు, జీవో 118 కింద 64 కాలనీల క్రమబద్ధీకరణ, జీవో 76 కింద సింగరేణి కార్మికుల ఇళ్ల స్థలాల సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరిస్తోంది.
ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పారదర్శకమైన విధానం ద్వారా నిజమైన ఆస్తిదారుల హక్కులను కాపాడినందుకు ఈ నిర్ణయం పట్ల ప్రజల నుండి హర్షం వ్యక్తమవుతోంది.

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దాలి**
**ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత: మంత్రి సీతక్క**





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
పల్లెలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించి ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.
శుక్రవారం మల్లంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో మంత్రి సీతక్క, రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మి ఐఎఫ్ఎస్‌తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కల పెంపకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
మొక్కలు నాటి.. పర్యావరణ పరిరక్షణ
'స్వచ్ఛత హి సేవ' పక్షోత్సవాల్లో భాగంగా నిర్వహించిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో మంత్రి సీతక్క మొక్కను నాటారు. పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.
నిత్యం గ్రామాల పరిశుభ్రత కోసం సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులను మంత్రి సన్మానించారు. వారికి సబ్బులు, కొబ్బరి నూనె, మాస్కులు, గ్లౌజులతో కూడిన పీపీఈ కిట్లను పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్త పరీక్షలు నిర్వహించారు.
ప్రకృతితో మమేకమై జీవించాలి
ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అడవులు, పచ్చదనం కారణంగా ములుగు జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. ప్రకృతే మానవాళికి, జీవరాశులకు జీవనాధారమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.
వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్‌ను పూర్తిగా దూరం చేయాలని పిలుపునిచ్చారు. "పరిశుభ్రతను పాటిద్దాం.. పచ్చదనాన్ని పెంచుదాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం" అని అన్నారు.
'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులతో పాటు ప్రజలంతా శ్రమదాన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. శారీరక శ్రమతో ఆరోగ్యంగా, దృఢంగా ఉండవచ్చని తెలిపారు.
విద్యార్థులు ఎండ, వాన, చలిని తట్టుకుంటూ కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని, ప్రకృతితో మమేకమై జీవించాలని మంత్రి సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మిషన్ డైరెక్టర్ సురేష్‌బాబు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావు, డీపీఓ వెంకయ్య, డీఆర్‌డీఓ రవీందర్, ఎంపీఓ రహీం, ఏపీడీ, స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణపయ్య కు

**భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గణపయ్యను ఏడుపాయల వన దుర్గ మాత మంజీరా నదిలో నిమజ్జనం**





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
హత్నూర మండలం కాసాల గ్రామంలో చత్రపతి యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణపయ్యకు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తూ భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. ఉత్సవాల్లో భాగంగా గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆయన ప్రాంగణంలో భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్థానిక యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపయ్యను దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల చివరి రోజున గణపయ్యకు ప్రత్యేక పూజలు, ఆట పాటలతో కోలాట భజనలతో మంగళహారతి నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. గణనాథుడిని ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. గణపయ్య నామస్మరణలు, భక్తి గీతాలతో నిమజ్జన కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గణపయ్య ఆశీస్సులతో కాసాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని యువత, భక్తులు ప్రార్థించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు చత్రపతి యూత్ గణేష్ సభ్యులు సమష్టిగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో కాసాల గ్రామ సర్పంచ్ వార్డ్ సభ్యులు చత్రపతి యూత్ సభ్యులు, యువకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక లడ్డూ వేలంలో రూ.లక్ష.. వరుసగా 8వసారి సోను భాయ్‌దే!

**గజేంద్ర యూత్ అసోసియేషన్ లడ్డూ వేలం.. రూ.1 లక్షకు దక్కించుకున్న రాకేష్ గైక్వాడ్**
**గణనాథునిపై భక్తి.. లడ్డూ వేలంలో సోను భాయ్ మరోసారి విజయం**
**ఎనిమిదేళ్లుగా వినాయక లడ్డూపై సోను భాయ్ ప్రత్యేక అభిమానం**





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
గజేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన లడ్డూ వేలంపాట భక్తిశ్రద్ధల మధ్య ఉత్సాహంగా సాగింది. ఈ వేలంపాటలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, హరిబోలి డివిజన్ నాయకులు సోను భాయ్ రాకేష్ గైక్వాడ్ రూ.1 లక్షకు వినాయకుడి లడ్డూను దక్కించుకున్నారు.
ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా సోను భాయ్ లడ్డూ వేలంలో పాల్గొని దక్కించుకున్నారు. గత 8 సంవత్సరాలుగా వరుసగా వినాయకుడి లడ్డూను వేలంపాటలో దక్కించుకుంటూ వస్తుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
ఈ సందర్భంగా సోను భాయ్ రాకేష్ గైక్వాడ్ మాట్లాడుతూ.. గణపతి అనుగ్రహంతో ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా లడ్డూను వేలంపాటలో దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.
ఈ కార్యక్రమంలో మంథన్ గైక్వాడ్, అనిల్ గౌడ్, సురేష్, పవన్, క్రాంతి, సాయి, చింటూ, అభిషేక్, అఖిల్ గౌడ్, వినయ్ గౌడ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
చౌడాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శుక్రవారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయం అందించే చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి 24 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116/- చొప్పున కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ...పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయి. ప్రతి పేద కుటుంబానికి అండగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు.

# నమామి భారతం వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు





**ఘనంగా సామూహిక వందేమాతరం గీతాలాపన**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
వందేమాతరం గీతం రచించబడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "నమామి భారతం" కార్యక్రమంలో పరిగి లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ హై స్కూల్ లో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ క్షేత్రాల కార్యకర్తలు, అధికారులు,పాఠశాల విద్యార్థులు, ఆచార్యులు, ప్రబంధకారిణి సభ్యులు, పూర్వ విద్యార్థులు, పోషకులు హితాయిషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అందరూ కలిసి జాతీయ భావంతో "వందేమాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు. వెంకట రాములు, వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ... వందేమాతరం గీతం భారతీయులలో దేశభక్తి, జాతీయ భావన,ఐక్యత మాతృభూమి పట్ల గౌరవాన్ని పెంపొందించే మహత్తర గీతమని పేర్కొన్నారు.వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన ఈ చారిత్రక సందర్భం ప్రతి భారతీయుడికి గర్వకారణమని,ఈ గీతం భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించడంలో విశిష్టమైన పాత్ర పోషించిందని తెలిపారు. భారతదేశ సంస్కృతి,సంప్రదాయాలు, దేశభక్తి, జాతీయ ఐక్యత వంటి విలువలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గణనాథుని లడ్డూ ధర రూ " 1.10 లక్షలకు కైవసం చేసుకున్న మనోహర్ గౌడ్



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
పూడూరు మండలం చంగోముల్ గ్రామంలోని హనుమాన్ మందిర్ వద్ద ప్రతిష్ఠించిన గణనాథుని లడ్డూ వేలం కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ వేలంలో మనోహర్ గౌడ్ రూ" 1,10,000 (ఒక లక్ష పది వేల రూపాయలు) కు శ్రీ గణనాథుని లడ్డూను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గణనాథుని లడ్డూ వేలం ద్వారా గ్రామంలో భక్తి, ఐక్యత, సోదరభావం మరింత వెల్లివిరిసింది.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామ ప్రజలకు, యువతకు, భక్తులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శనివారం సెప్టెంబర్ 26,2026
www.trinetnews.com

# అరావళి ప్రాంతంలో 10 వేల అశ్వగంధ మొక్కల పెంపకం


**●పరిశోధనకు ఏఐఐఏ--132 ఎకో టాస్క్‌ఫోర్స్ శ్రీకారం**

**●భట్టి మైన్స్‌లోని టెర్రియర్స్ హెర్బల్ గార్డెన్‌లో శాస్త్రీయ పర్యవేక్షణ**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:** ఆయుర్వేద వైద్య పరిశోధన, ఔషధ మొక్కల సంరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ, పర్యావరణ పునరుద్ధరణ లక్ష్యంగా అరావళి ప్రాంతంలో 10 వేల అశ్వగంధ మొక్కలను పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు.
న్యూఢిల్లీలోని అఖిల భారత ఆయుర్వేద సంస్థ (ఏఐఐఏ), 132 ఇన్‌ఫాంట్రీ బెటాలియన్ (టెరిటోరియల్ ఆర్మీ) ఎకో రాజ్‌పుత్ సంయుక్త ఆధ్వర్యంలో దక్షిణ ఢిల్లీలోని భట్టి మైన్స్ టెర్రియర్స్ హెర్బల్ గార్డెన్‌లో 'అశ్వగంధ మొక్కల పెంపకం--పరిశోధన కార్యక్రమానికి' శ్రీకారం చుట్టారు.
ఏఐఐఏ డైరెక్టర్ ప్రొఫెసర్ (వైద్య) ప్రదీప్ కుమార్ ప్రజాపతి, 132 ఇన్‌ఫాంట్రీ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ మోహన్ సింగ్ నాయకత్వంలో సెప్టెంబర్ 24న ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**మొక్కల పెరుగుదలపై నిరంతర అధ్యయనం**

ఈ సంయుక్త కార్యక్రమంలో భాగంగా శాస్త్రీయ నామం విథానియా సోమ్నిఫెరా కలిగిన 10 వేల అశ్వగంధ మొక్కలను నాటనున్నారు. వాటి పెరుగుదల, స్థానిక వాతావరణానికి అనుగుణంగా మారే తీరు తదితర అంశాలను శాస్త్రీయంగా పర్యవేక్షించి నమోదు చేస్తారు.
ఆయుర్వేదం, ఔషధ మొక్కలు, శాస్త్రీయ పరిశోధనలో ఏఐఐఏకు ఉన్న నైపుణ్యాన్ని, మొక్కల పెంపకం, జీవవైవిధ్య సంరక్షణ, పర్యావరణ పునరుద్ధరణలో ఎకో బెటాలియన్‌కు




ఉన్న అనుభవంతో అనుసంధానించనున్నారు.
అరావళి ప్రాంతంలోని స్థానిక వాతావరణ, పర్యావరణ పరిస్థితుల్లో అశ్వగంధ మొక్కల పెరుగుదల, అనుకూలతపై సమాచారం సేకరిస్తారు. ఔషధ మొక్కలకు సంబంధించిన సంప్రదాయ ఆయుర్వేద పరిజ్ఞానాన్ని ఆధునిక శాస్త్రీయ పరిశోధనతో అనుసంధానించేందుకు కూడా ఈ కార్యక్రమం దోహదపడనుంది.

**ప్రకృతి, సుస్థిరతతో ఆయుర్వేదానికి అనుసంధానం**

ఈ సందర్భంగా ఏఐఐఏ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్ ప్రజాపతి మాట్లాడుతూ అశ్వగంధ ఆయుర్వేదంలో అత్యంత ముఖ్యమైన ఔషధ మొక్క అని తెలిపారు. దీనిని క్రమబద్ధంగా సాగు చేయడం, సంరక్షించడం, శాస్త్రీయంగా నమోదు చేయడం ద్వారా కొత్త విజ్ఞానాన్ని అందించడంతోపాటు జీవవైవిధ్య పరిరక్షణకు తోడ్పడవచ్చున్నారు.
"ఔషధ మొక్కలకు సంబంధించిన సంప్రదాయ ఆయుర్వేద పరిజ్ఞానాన్ని శాస్త్రీయ పరిశోధన, పర్యావరణ పునరుద్ధరణతో ఈ కార్యక్రమం అనుసంధానిస్తోంది. ఆయుర్వేదాన్ని వైద్య చికిత్సలకే పరిమితం చేయకుండా ప్రకృతి, సుస్థిరతతో దాని సంబంధాన్ని మరింత బలోపేతం చేయాలన్న మా నిబద్ధతకు ఇటువంటి కార్యక్రమాలు నిదర్శనం" అని పేర్కొన్నారు.

**గనుల తవ్వకాలతో దెబ్బతిన్న ప్రాంతాల పునరుద్ధరణ**

భట్టి మైన్స్ ప్రాంతం ఢిల్లీలోని సదరన్ రిడ్జ్, అరావళి భూభాగంలో భాగంగా ఉండటంతో ఈ కార్యక్రమానికి పర్యావరణపరంగా ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. గనుల తవ్వకాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో 132 ఇన్‌ఫాంట్రీ బెటాలియన్ ఎకో రాజ్‌పుత్ మొక్కల పెంపకం, పర్యావరణ పునరుద్ధరణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
ఏఐఐఏ ద్రవ్యగుణ విభాగాధిపతి డాక్టర్ మీనా దేవగడే, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివాని ఘిల్డియాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బిధాన్ మహాజోన్, పరిశోధక విద్యార్థులు, ఎకో రాజ్‌పుత్ బెటాలియన్ అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమ ప్రణాళిక, అమలు బాధ్యతలను ఎకో రాజ్‌పుత్‌కు చెందిన మేజర్ జైసింగ్ షెకావత్, ఏఐఐఏకు చెందిన మేజర్ (డాక్టర్) ఆశిష్ కుమార్ సమన్వయం చేశారు.

# యాదగిరిగుట్ట ఫ్లైఓవర్ తొలగింపునకు గ్రీన్ సిగ్నల్

**మాట ఇచ్చి నెరవేరుస్తున్న బీర్ల ఐలయ్యకు స్థానికుల కృతజ్ఞతలు**





**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో అనాలోచితంగా నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జి తొలగింపునకు గ్రీన్ సిగ్నల్ రావడంతో స్థానిక దుకాణదారులు, నివాస ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని స్థానికులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి,శాలువాలు కప్పి తమ అభినందనలు తెలియజేశారు. ఎన్నికల సమయంలో యాదగిరిగుట్ట ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ కారణంగా దుకాణదారులు, నివాస ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు త్వరలో తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే బ్రిడ్జి తొలగింపునకు సంబంధించి అనుమతులు, చర్యలకు గ్రీన్ సిగ్నల్ లభించిందని చెప్పారు. వారం రోజుల్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి కుదింపు పనులు ప్రారంభమవుతాయని ప్రజలకు హామీ ఇచ్చారు.యాదగిరిగుట్ట అభివృద్ధి, భక్తులు, స్థానిక ప్రజలు, వ్యాపారుల సౌకర్యం కోసం అవసరమైన చర్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని బీర్ల ఐలయ్య తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి స్థానిక దుకాణదారులు, నివాస ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఫ్లైఓవర్ కుదింపు పనులు త్వరలో ప్రారంభం కానుండటంతో తమకు ఎంతో ఉపశమనం కలుగుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు.

# యూసీఈ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ..

**●హ్యాకథాన్ విజేతలకు బహుమతులు.. కొత్త ఎలివేటర్ ప్రారంభం..**

**ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25 :** ఉస్మానియా యూనివర్సిటీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో విద్యా, పరిశోధన, ఆవిష్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఉపకులపతి సీనియర్ ప్రొఫెసర్ కుమార్ తెలిపారు. కళాశాల అభివృద్ధి కార్యక్రమాలు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలపై దృష్టి సారించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూసీఈలో నిర్వహించిన ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2026లో 384 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెండు దశల్లో జరిగిన పోటీల్లో విద్యార్థులు ప్రభుత్వ శాఖలు, సంస్థలు ప్రతిపాదించిన సమస్యలకు వినూత్న పరిష్కారాలను రూపొందించి ప్రదర్శించారు. సెప్టెంబర్ 24న జరిగిన కార్యక్రమంలో విజేతలకు వీసీ సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయంగా రూ.8 వేలు, తృతీయంగా రూ.5 వేలు అందించడంతో పాటు పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు







అందజేశారు. విశ్వవిద్యాలయంలో డిజిటల్ పరివర్తన, స్మార్ట్ గవర్నెన్స్ కు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వీసీ తెలిపారు. ఫేస్ రికగ్నిషన్ ఆధారిత ఆటోమేషన్, విద్యార్థుల హాజరు వ్యవస్థ, ఓయూఐఎంస్ ను మరింత బలోపేతం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ తో పాటు జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానం సాధించేందుకు బోధన, పరిశోధన, ప్లేస్‌మెంట్లు, కన్సల్టెన్సీపై దృష్టి పెట్టాలని సూచించారు. సిఏఎస్ ఇంటర్వ్యూలు అక్టోబర్‌లో నిర్వహించే అవకాశం ఉందని, త్వరలో నియామక ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించారు. విద్యార్థుల వసతి సౌకర్యాల మెరుగుదలకు కొత్త హాస్టల్ బ్లాకుల నిర్మాణానికి అక్టోబర్‌లో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. యూసీఈలో కొత్త ఎలివేటర్ ను ప్రారంభించారు. ప్రీ-పీహెచ్‌డీ ఫలితాలు పరిశోధన రంగంలో ప్రోత్సాహకరమైన పరిణామమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్, వైస్-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. మంగు, ప్రొఫెసర్ పి. నవీన్ కుమార్ లను సన్మానించారు. సీనియర్ ప్రొఫెసర్ జి. యేసురత్నం తరపున ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి సన్మానం స్వీకరించారు. కార్యక్రమంలో యూసీఈ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్, వైస్-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. మంగు, డాక్టర్ టి. నాగవేణి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విద్యా, పరిశోధన, ఆవిష్కరణలు, మౌలిక వసతుల రంగాల్లో కళాశాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సహకారం అందిస్తామని వీసీ తెలిపారు.

# కొల్లు నర్సింహారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన మండల రెడ్డి సంక్షేమ సంఘం



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం వాస్తవ్యులు కొల్లు నర్సింహా రెడ్డి తండ్రి స్వర్గీయ వీరా రెడ్డి వయస్సు 45 సంవత్సరాలు 24-09-2026 రాత్రి 9:30 సమయంలో ఆసుపత్రిలో మరణించడం జరిగింది. ఆత్మకూరు(ఎం)రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని పూల మాల వేసి శ్రంద్దంజలి ఘటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల అధ్యక్షులు బొబ్బల ఇంద్రారెడ్డి, సంఘం పెద్దలు పిఎసిఎస్ ఛైర్మెన్ యాస లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు యాస ఇంద్ర రెడ్డి,సిపిఐ మండల నాయకులు బొబ్బల లాల్ రెడ్డి,టిడిపి మండల అధ్యక్షులు బొబ్బల పద్మరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి,ఆత్మకూరు మాజీ ఎంపిటిసి యాస కవిత, సోలిపురం అరుణ, యాస అంజమ్మ, యాస పద్మ రెడ్డి, పాశం అనంత రెడ్డి, పిన్నింటి మోహన్ రెడ్డి, మెట్టు శేఖర్ రెడ్డి, జిల్లాల మల్లా రెడ్డి, నాగం లక్మా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఏనుగు జాన్ రెడ్డి, జక్క కొండల్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాగం నర్సింహా రెడ్డి, నాగం మల్లా రెడ్డి,బి అంజి రెడ్డి,తదితరులు పాల్గొనడం జరిగినది.

# అక్టోబర్ 6న చలో ఉస్మానియా

**●ఎంఎస్ఎఫ్ జాతీయ మహాసభ ను జయప్రదం చేయండి**

**●ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ సందే కార్తీక్ మాదిగ**

**●యాదగిరిగుట్ట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎంఎస్ఎఫ్ కమిటీ ఏర్పాటు**

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఎంఎస్ఎఫ్ కమిటీల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా, అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో
శుక్రవారం యాదగిరిగుట్టలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎంఎస్ఎఫ్ కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ ఏర్పాటు చేశారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ సందె కార్తీక్ మాదిగ హాజరై మాట్లాడుతూ





విద్యార్థులు విద్యతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థుల హక్కులు మరియు సామాజిక న్యాయం కోసం ఎంఎస్ఎఫ్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా దళితుల హక్కులు, సామాజిక న్యాయం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా కొనసాగించిన పోరాటం, సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మహనీయులు డా. బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలతో సమానత్వ సమాజ నిర్మాణం కోసం మాదిగ విద్యార్థులు ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.
నూతన ఎంఎస్ఎఫ్ విద్యార్థి కమిటీ:అధ్యక్షుడిగా దర్శనం ధనుష్, ఉపాధ్యక్షుడిగా దుబ్బాక భానుప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా శనివారం గౌతమ్,
కమిటీ సభ్యుడిగా నీరటి శ్రీ వాది మాదిగ, ఉపాధ్యక్షురాలుగా కంది అనూష,సహాయ కార్యదర్శిగా ఎర్ర నవ్యశ్రీ,సంయుక్త కార్యదర్శిగా దత్తపు చైతన్య,
కమిటీ సభ్యురాలుగా బిచ్చగారి దీపిక,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, మండల ఇంఛార్జ్ చుంచు ప్రేమ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బీబీనగర్ లక్ష్మణ్ మాదిగ, జీవన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డు కాలనీవాసుల సమస్య పరిష్కారం

పరిగి మున్సిపల్ 12వ వార్డు వెంకటేశ్వర కాలనీలో 11 కె.వి పాత లైన్ కు సంబంధించిన ఇనుప స్తంభం రోడ్డు మధ్యలో ఒరిగి ఉండడంతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు 12వ వార్డ్ ఇంచార్జ్,పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఈ విషయాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కి తెలియజేసిన వెంటనే స్పందించి పరిగి ఏఈ కి సమస్యను తెలపడంతో వెంటనే పరిష్కరించడం జరిగింది.ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యను పరిష్కరించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కి, ఏడి కి, ఏఈ హరికృష్ణ కి, మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ కి, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు కమల్ కి,పరిగి పట్టణ అధ్యక్షులు గుండేపల్లి రామకృష్ణారెడ్డి కి,రాకంచెర్ల పెంటన్న కి,కాంగ్రెస్ పార్టీ పరిగి జనరల్ సెక్రెటరీ గనేమోని శ్రీనివాస్ కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆశయాలే బీజేపీ కార్యకర్తలకు మార్గదర్శకం

**●పనకబండలో ఘనంగా జయంతి వేడుకలు -- చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు, అనంతరం పండ్ల పంపిణీ**

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పనకబండ గ్రామం బీజేపీ మోత్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పనకబండ గ్రామంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారికి పండ్లు పంపిణీ చేశారు.అంత్యోదయ,ఏకాత్మ మానవవాద సిద్ధాంతాల రూపకర్తగా,సంఘ సంస్కర్తగా, ఆర్థికవేత్తగా,రాజకీయ





నాయకుడిగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ దేశానికి అందించిన సేవలను నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన ఆశయాలు ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గూడె మధుసూదన్ యాదవ్, మండల ఇంచార్జి గౌరు శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, సమాజంలోని చివరి వ్యక్తి సంక్షేమం కోసం పనిచేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పనకబండ ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం, మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, నల్లపోగుల వెంకటేష్, మహేశ్వరం నికిత, బత్తిని మురళి, కలిమెర రామ నరసింహ, వల్లమాల మహేందర్, నారాయణ మల్లయ్య, నరసింహ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో శ్రీనివాస్ నక్కాకు పీహెచ్.డీ.



సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శ్రీనివాస్ నక్కా డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'డిజైన్ ద్వారా విశ్లేషణాత్మక నాణ్యత (క్యూబిడి), గ్రీన్ కెమిస్ట్రీ సూత్రాలను ఉపయోగించి ఔషధాలలో నైట్రోసమైన్ ఔషధ పదార్థ-సంబంధిత మలినాల (చీణూ=×ం) కోసం రాజ-మీా పద్ధతి అభివృద్ధికి వ్యూహాత్మక విధానాల'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ శ్రీనివాస్ డాక్టరేట్ పరిశోధన, ఔషధాల సంశ్లేషణ, ఫార్ములేషన్, నిల్వ, తయారీ ప్రక్రియల సమయంలో ఏర్పడగల చీణూ=×ంతో ముడిపడి ఉన్న, పెరుగుతున్న ఫార్మాస్యూటికల్, రోగి-భద్రతా ఆందోళనలను పరిష్కరిస్తుందని తెలియజేశారు. ఈ అధ్యయనం సిప్రోఫ్లోక్సాసిన్, మోక్సిఫ్లోక్సాసిన్, ఏక్లోఫెనాక్, మెఫెనామిక్ యాసిడ్, టామ్సులోసిన్ తో సహా ఎంపిక చేసిన యాంటీబయాటిక్, యాంటీ-ఇన్ ఫ్లమేటరీ, ఆల్ఫా-1 బ్లాకర్ ఔషధ పదార్థాలు, ఉత్పత్తులలో చీణూ=×ం సంశ్లేషణ, విషపూరితత అంచనా, సున్నితమైన పరిమాణీకరణపై దృష్టి సారించిందన్నారు.

ఔషధ తయారీలో కఠినమైన నియంత్రణ అవసరాలకు మద్దతునిస్తూ, నాణ్యత నియంత్రణ, రోగి-భద్రతా చర్యలను బలోపేతం చేస్తూ, ఈ మలినాలను ఖచ్చితంగా గుర్తించడానికి, వాటి పరిమాణాన్ని నిర్ధారించడానికి అత్యంత సున్నితమైన ఖ్రూాజ--మీా/మీా విశ్లేషణా పద్ధతిని అభివృద్ధి చేయడం జరిగిందని వివరించారు.

డాక్టర్ శ్రీనివాస్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించడమే గాక, ఔషధ మలినాల పరిశోధనకు ఆయన చేసిన విలువైన కృషిని అభినందించినట్టు తెలిపారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంతో మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబును కూడా ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన వేతనం కల్పించాలి

### గిరిజన ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్..




సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్): తెలంగాణలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో, ముఖ్యంగా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న రోజువారీ వేతన కార్మికులు,ఒప్పంద ఉపాధ్యాయులు, సహాయక నర్సులు, ఇతర ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని గిరిజన ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూకర రాంబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపీ నాయక్ మాలోత్ ప్రతాప్ సింగ్ డిమాండ్ చేశారు.దశాబ్దాలుగా ప్రభుత్వ శాఖల్లో సేవలందిస్తున్నప్పటికీ ఉద్యోగులకు అరకొర వేతనాలే అందుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, పిల్లల విద్య, వైద్య ఖర్చులతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందన్నారు.ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, కరువు భత్యం, వేతన సవరణ ప్రయోజనాలు అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత, ఆరోగ్య సదుపాయాలు, పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. శ్రమజీవుల సమస్యలపై ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి తక్షణమే స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# భద్ర నాయక్ చెందిన సరస్వతి ఎంటర్ప్రైజెస్ లో అగ్ని ప్రమాదం 2 కోట్ల ఆస్తి నష్టం.






హనుమకొండ జిల్లా వడ్డేపల్లి జవహర్ నగర్ క్రాస్ లోని భద్ర నాయక్ చెందిన సరస్వతి ఎంటర్ప్రైజెస్ టైల్స్ అండ్ మార్బుల్ మరియు గృహానికి సంబంధించిన వస్తువులు షాప్ లో శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో షాపులోనే టైల్స్, మార్బుల్, ఇతర సామాగ్రి మొత్తం కాలి బూడిదైంది సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలాన్ని చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు అయితే అప్పటికే షాపులోని సామాగ్రి పూర్తి గా దగ్గమైనట్టు తెలిసింది. ఈ ప్రమాదంలో సుమారు 2 కోట్ల మేర ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు భద్ర నాయక్ వ్యాపార సంస్థ కళ్ళముందే కాలిపోవడంతో భద్ర నాయక్ కుటుంబం సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు గత పది సంవత్సరాల నుండి కష్టపడి నిర్మించుకున్న వ్యాపారం అగ్నిమాపకంతో కుటుంబం తీవ్ర నష్టపోయిందని ఆవేదనపు గురయ్యారు సమాచారం అందుకున్న అఖిల భారత బంజారా సేవా సంఘం నాయకులు మరియు బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ వివిధ సంఘాల నాయకులు నష్టపోయిన భద్ర నాయక్ కుటుంబానికి నష్టపరిహారం ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ మేరకు శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసినట్లుగా సంఘం నాయకులు తెలిపారు నష్టపోయిన భద్ర నాయక్ కుటుంబానికి తప్పకుండా ప్రభుత్వం నుండి ఆస్తి నష్టం గా రెండు కోట్ల రూపాయలను అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసిన

# గుల్ మోహార్ పార్కులో గణేష్ లడ్డూ దక్కించుకున్న పులిపాటి కుటుంబం



సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గుల్మోహార్ పార్క్ కాలనీ గణేష్ మండపం వద్ద నిర్వహించిన స్వామివారి ప్రసాద లడ్డూ వేలం పాట ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ వేలంలో కాలనీకి చెందిన పులిపాటి కుటుంబం రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు కు లడ్డూను దక్కించుకుంది.

కాలనీలోని ప్లాట్ నంబర్ 6-103/113 నివాసస్తులైన పులిపాటి శ్రీనివాస్, శారద, కౌశల్, కాశ్యప్ల కుటుంబం తీవ్ర పోటీ మధ్య ఈ వేలంలో పాల్గొని లడ్డూను స్వంతం చేసుకున్నారు.

ఈ సందర్భంగా పులిపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ, గణనాథుని ప్రసాద లడ్డూను దక్కించుకోవడం తమ కుటుంబానికి ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని, స్వామివారి కృపతో కాలనీవాసులందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. వేలం ద్వారా వచ్చిన ఈ నిధులను మండప నిర్వహణకు మరియు స్థానిక ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు వినియోగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పులిపాటి కుటుంబాన్ని అభినందించారు.

# వైభవంగా రాంమందిర్ వినాయక నిమజ్జనం.. పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్.





సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్): సదాశివపేట పట్టణంలోని రాంమందిర్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ప్రజలంతా ఐకమత్యంతో, సోదరభావంతో పండుగలను జరుపుకోవాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. వినాయకుడి కృపతో సంగారెడ్డి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.

కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు చీల మలన్న, కోడూరు అంజన్న, చింత గోపాల్, చింత సాయినాథ్, శ్రీధర్ రెడ్డి, నగేష్, చెన్నకర్, సంక్షేయ్ గౌడ్,నిజాంపురం అశోక్ , జోగులు ,మల్లికార్జున, వంశీ కట్కం కిరణ్ యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే - తమిళనాడు బైక్ యాత్ర ప్రారంభం పాల్గొనండి! ఆశీర్వదించండి!జయప్రదం చేయండి

**తిరువూరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బైక్ యాత్ర ప్రారంభం!**

**సమయం ఉదయం 10,గంటలకు పాల్గొనుండి!జయప్రదం చేయండి!**




**ఆశీర్వదించండి!**

సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్): రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో యువ ముఖ్యమంత్రి విజయ్!పార్టీ స్థాపించి రాజకీయాల్లో నూతన మార్పు తేవాలని! తిరువూరు నియోజవర్గం లాంటి నియోజకవర్గల లో దళిత యువకులకు రాజకీయ భవిష్యత్తు కల్పించాలని! రానున్న నగర పంచాయతీ ఎలక్షన్ లో విజయ్ అన్న ఆశీర్వాదంతో! మహాత్మ జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్,బాబు జగజీవన్ రామ్ ల స్ఫూర్తితో! ఎస్సీ అయినా,ఓసి అయినా,జనరల్ అయినా,కౌన్సిలర్లుగా,చైర్మన్ గా పోటీకి సిద్ధం! మున్సిపాలిటీని తాకట్టుదారుల నుండి కాపాడి,మున్సిపాలిటీ ఆత్మ గౌరవాలను కాపాడటానికె! ఈ మున్సిపాలిటీ లో చైర్మన్ గా పోటీ చేస్తాను!

# శిల్పారామంలో మొదలైన గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్ మేళ





సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్): శిల్పారామం మాదాపూర్ లో "గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్ ఉత్సవ్ " పది రోజుల మేళ ను ప్రారంభించారు. కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్ , మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ భారత ప్రభుత్వం అమ్రితా రాజ్ , స్పెషల్ ఆఫీసర్ శిల్పారామం జి. కిషన్ రావు ఐఏఎస్ , ఇండెక్స్-సి మేనేజర్ స్నేహాల్ మఖ్వాన మరియు గుజరాత్ నుండి విచ్చేసిన హస్తకళాకారులు పాల్గొన్నారు. అద్దాల డ్రెస్ మెటీరియల్స్, బ్లౌజ్ లు, పటోళ్ల చీరలు, పప్పెట్ బొమ్మలు, తోలు ఉత్పత్తులు, నైల్ పెయింటింగ్, అజ్రాక్ చీరలు, బందీని చీరలు, అద్దాల గొడుగులు, ఆర్టిఫిషల్ జ్యువలరీ, మొదలైనవి ఎన్నో సందర్శకులకు అందుబాటులో ఉంటాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సంధ్య కార్తీక్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో శివాష్టకం, కృష్ణం కలయసఖి, కామాక్షి, గజవదాన, జగదోద్ధారణ, మరకత , జయ జయ దుర్గే అంశాలను కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

# మక్తల్ లో.మినీ సబ్ స్టేషన్. ను ప్రారంభించిన మంత్రి. వాకిటి.శ్రీహరి.

### కరెంటు కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా..



సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్): మక్తల్ పట్టణంలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా మరో ముందడుగు పడింది. పట్టణంలో కరెంటు కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ఏర్పాటు చేసిన మినీ సబ్‌స్టేషన్‌ను మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. మక్తల్ పట్టణంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా మినీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, వోల్టేజీ సమస్యలు తగ్గి ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయని పేర్కొన్నారు.

# మక్తల్ లో గణేష్ నిమజ్జన శోభాయాత్రలో హుషారెత్తించిన మంత్రి వాకిటి శ్రీహరి



సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్): మక్తల్ పట్టణంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని సందడి చేశారు. భక్తులు, యువతతో కలిసి శోభాయాత్రలో ఉత్సాహంగా పాల్గొంటూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులతో మంత్రి మమేకమయ్యారు. శోభాయాత్రలో భక్తుల ఉత్సాహాన్ని చూసి వారితో కలిసి సందడి చేశారు.

# వడ్వాట్ గ్రామంలో.మహిళ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన. చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్): శుక్రవారం.మాగనూరు మండల. కేంద్రంలో వడ్వాట్ గ్రామపంచాయతీ పరిధిలో. మంత్రివర్యులు వాకిటీ శ్రీహరి ఆదేశానుసారం. గ్రామ మహిళా సమాఖ్య వి ఓ భవనం, నిర్మించుట కొరకు, భూమి పూజ చేసిన జి రవీందర్ సర్పంచ్, ఉప సర్పంచ్ ఎస్ కళ్యాణి,వార్డు సభ్యులు, ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్, అధికారులు, ఎంపీడీవో శ్రీనివాసులు,ఏపిఎం జీవరత్నం, గంగాధర్ సీసీ పంచాయతీ సెక్రెటరీ రవికుమార్, మహిళా సంఘం అధ్యక్షురాలు, తిరుపతమ్మ, పద్మమ్మ, మాజీ ఎంపిటిసి సుదర్శన్ గౌడ్, సింగల్ విండో డైరెక్టర్, శ్రీలత రాజేశ్వర్ రెడ్డి, మరియు గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శనివారం సెప్టెంబర్ 26,2026
www.trinetnews.com



# ఆసియా క్రీడలు.. భారత్‌కు రెండో గోల్డ్ మెడల్

ఆసియా క్రీడల షూటింగ్ విభాగంలో తొలుత మను బాకర్ వంటి స్టార్ షూటర్లు నిరాశపర్చినా.. ఇప్పుడు ఏకంగా గోల్డ్ మెడల్ దక్కింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత షూటర్లు కమల్‌జీత్, సురుచి సింగ్ స్వర్ణం సాధించారు. దీంతో ఈ క్రీడల్లో (గాంఝుఅ +ఝువం) మన దేశానికి రెండో పసిడి పతకం లభించింది. అంతకుముందు మహిళల క్రికెట్ జట్టు బంగారు పతకం సాధించిన సంగతి తెలిసిందే.

ఈ విభాగం మెడల్ రౌండ్‌లో మొత్తం నాలుగు జోడీలు ఫైనల్‌కు అర్హత సాధించాయి. ఇందులో కమల్‌జీత్, సురుచి కలిసి మొత్తంగా 484.6 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచారు. ఇక, దక్షిణకొరియా ద్వయానికి రజతం, ఇరాన్ జోడీకి కాంస్యం దక్కాయి.

ఇక, పురుషుల 50 మీటర్ల రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో భారత త్రయం రజతం సాధించింది. ఫైనల్‌లో మన షూటర్లు ఐశ్వరీ ప్రతాత్ సింగ్ తోమర్, రుద్రాంశ్ పాటిల్, నీరజ్ కుమార్ మొత్తంగా 1762 పాయింట్లు సాధించారు. 1766 పాయింట్లతో చైనా టీమ్ స్వర్ణం నెగ్గింది. కేవలం నాలుగు పాయింట్ల తేడాతో మన జట్టుకు త్రుటిలో పసిడి చేజారింది.

మరోవైపు స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్‌లో జోష్న చిన్నప్ప, సెంథిల్ కుమార్ పతకం ఖాయం చేసుకున్నారు. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో ఫిలిప్పీన్స్ జోడీ డేవిడ్ పెలినో-జెమైకా అరిబాడోను 11-3, 11-5తో ఓడించి మన ఆటగాళ్లు సెమీస్‌కు దూసుకెళ్లారు. దీంతో కనీసం కాంస్యం ఖాయం చేసుకున్నారు.

అటు టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో భారత ద్వయం మనుష్ షా, దియా చితాలే కూడా పతకం ఖాయం చేసుకున్నారు. క్వార్టర్స్‌లో వీరు హాంకాంగ్ జోడీని 11-6, 13-15, 11-9, 11-5తో ఓడించారు.

మహిళల ఆంధ్రా ప్రిమియర్ లీగ్..

# ఫైనల్‌కు ‘గోదావరి’



గోదావరి గోల్డెన్ ఈగల్స్ అద్భుతం చేసింది. మహిళల ఆంధ్రా ప్రిమియర్ లీగ్ 2026 సీజన్‌లో ఫైనల్‌కు చేరుకుంది. కీలకమైన మ్యాచ్‌లో వైజాగ్ ఫైర్ బర్డ్స్‌పై విజయం సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుని ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది. గత రెండు రోజులు వర్షాల కారణంగా మ్యాచులు రద్దైన సంగతి తెలిసిందే.

వైజాగ్ ఫైర్ బర్డ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 27 పరుగుల తేడాతో గోదావరి విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గోదావరి 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. పుష్పిత గౌడ (91ని) అదరగొట్టింది. ఫ్లావియా పెరీరా (34ని), బాతుల హర్షిత (21) మెరిశారు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన వైజాగ్ 129 పరుగులకే పరిమితమైంది. విష్ణు వర్ధిని (23ని) టాప్ స్కోరర్‌గా నిలిచింది. సృష్టి శేఖర్ (2/25) మరోసారి నాణ్యమైన బౌలింగ్ వేసింది.



# మళ్లీ వరుణుడి దెబ్బ

**ఒక్క బంతీ పడకుండానే రద్దయిన రెండు మ్యాచ్‌లు**

**డబ్ల్యూఏపీఎల్‌లో నాలుగు జట్లకు తలో పాయింట్**

అమరావతి: మహిళల ప్రిమియర్ లీగ్ (డబ్ల్యూఏపీఎల్)కు వరుసగా రెండో రోజు వరుణుడు అడ్డం పడ్డాడు. మంగళగిరిలోని ఏసీఏ స్టేడియంలో గురువారం జరగాల్సిన మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడడంతో మధ్యాహ్నం వైజాగ్ ఫైర్ బర్డ్స్, రాయలసీమ జెన్ స్టార్స్ మధ్య జరగాల్సిన తొలి మ్యాచ్.. సాయంత్రం అమరావతి ఈ ఛాంపియన్స్, గోదావరి గోల్డెన్ ఈగల్స్ మధ్య రెండో మ్యాచ్ ఒక్క బంతీ పడకుండానే తుడిచిపెట్టుకుపోయాయి. దీంతో నాలుగు జట్లకు తలో పాయింట్ దక్కింది. ప్రస్తుతం రాయలసీమ, అమరావతి, గోదావరి జట్లు ఆరేసి పాయింట్లతో ఉన్నాయి. నెట్‌రన్‌రేట్లో రాయలసీమ జెన్ స్టార్స్ (౦0.643) అగ్రస్థానంలో ఉంది. అమరావతి(౦0.383), గోదావరి (-0.164) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఆడిన మూడు మ్యాచ్‌లలో ఓడిన వైజాగ్ జట్టు రెండే పాయింట్లతో ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. శుక్రవారం మధ్యాహ్నం వైజాగ్‌తో గోదావరి.. సాయంత్రం రాయలసీమతో అమరావతి తలపడనున్నాయి. లీగ్ దశలో చివరి రెండు మ్యాచ్‌లు ఇవే. ఈ మ్యాచ్‌లకు కూడా వర్షం అంతరాయం కలిగించొచ్చు. ఇవి కూడా రద్దయితే లీగ్ దశలో తొలి రెండు స్థానాలతో రాయలసీమ, అమరావతి ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.

# ఆస్ట్రేలియా-ఎ లక్ష్యం 363

పడిక్కల్ 59



పుదుచ్చేరి: ఆస్ట్రేలియా-ఎతో నాలుగు రోజుల మ్యాచ్‌లో భారత్-ఎ విజయానికి రంగం సిద్ధం చేసుకుంది. ప్రత్యర్థి ముందు 363 పరుగుల లక్ష్యాన్ని ఉంచిన దేవదత్ పడిక్కల్ సారథ్యంలోని జట్టు.. గురువారం మూడో రోజు ఆట ముగిసేసరికి కంగారూ జట్టును 55/2కు కట్టడి చేసింది. విజయం సాధించాలంటే ఇంకో 308 పరుగులు సాధించాల్సిన ఆసీస్.. భారత స్పిన్నర్లను ఏ మేరకు కాచుకుంటుందో చూడాలి. అంతకుముందు 163 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ 199 పరుగులకు ఆలౌటైంది. ఒక దశలో 93/1తో ఉన్న జట్టు.. ఆఫ్‌స్పిన్నర్ టాడ్ మర్ఫీ (4/44) లియామ్ స్కాట్ (2/22) విజృంభించడంతో వేగంగా వికెట్లు కోల్పోయింది. పడిక్కల్ (59), కుమార్ కుశాగ్ర (46 నాటౌట్), సాయి సుదర్శన్ (39) రాణించి జట్టుకు పోరాడే స్కోరును అందించారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్-ఎ 334 పరుగులు చేయగా.. ఆస్ట్రేలియా-ఎ 171 పరుగులకే ఆలౌటైంది.



# సింధు, లక్ష్యలకు కఠిన డ్రా

సింధు

నగోయా: ఆసియా క్రీడల బ్యాడ్మింటన్‌లో భారత స్టార్ షట్లర్లు పి.వి.సింధు, లక్ష్యసేన్‌లకు కఠిన డ్రా ఎదురైంది. మహిళల సింగిల్స్‌లో రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత సింధుకు తొలి రౌండ్లో బై లభించింది. ఆమె ప్రిక్వార్టర్స్‌లో ఏడో సీడ్ తొమోక మియాజాకి (జపాన్)ను ఢీకొనచ్చు. సెమీస్ చేరాలంటే మాత్రం ఒలింపిక్ ఛాంపియన్ చెన్ యుఫై (చైనా)ను ఓడించాల్సి రావొచ్చు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్‌కు కూడా తొలి రౌండ్లో బై లభించింది. రెండో రౌండ్లో ప్రపంచ మాజీ ఛాంపియన్ లో కీన్ యి (సింగపూర్)ను ఎదుర్కోనున్న లక్ష్య.. క్వార్టర్స్‌లో ప్రపంచ నం.1 జొనాథన్ క్రిస్టీ (ఇండోనేసియా)తో తలపడాల్సి రావొచ్చు. పురుషుల డబుల్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ సాత్విక్, చిరాగ్ జోడీకి సులువైన డ్రా ఎదురైంది. నాలుగో సీడ్ సాత్విక్ జోడీకి సెమీస్‌లో టాప్ సీడ్ కిమ్ వోన్ హో, సియో సియుంగ్ జే (కొరియా) జంట ఎదురుకావొచ్చు. మిగతా మ్యాచ్‌ల్లో తేలికైన ప్రత్యర్థులే పడ్డారు. గత ఆసియా క్రీడల బ్యాడ్మింటన్‌లో భారత్ మూడు పతకాలు నెగ్గింది. సాత్విక్ జోడీ స్వర్ణం గెలవగా.. పురుషుల జట్టుకు రజతం, హెచ్.ఎస్. ప్రణయ్‌కు కాంస్యం లభించాయి. ఈసారి అన్ని పతకాలు గెలవడం కష్టంగానే కనిపిస్తోంది.



# ఐసీసీ ట్రోఫీలు సొంతం కావాలంటే.. భారత్‌పై గెలవాలి: డారెన్ సామీ

మూడు వన్డేలు, ఐదు టీ20లను ఆడేందుకు భారత పర్యటనకు వెస్టిండీస్ వచ్చింది. ఆదివారం నుంచి వన్డే సిరీస్ మొదలు కానుంది. ఇక్కడ టీమ్‌ఇండియాపై దాదాపు 24 ఏళ్ల నుంచి విండీస్ జట్టు సిరీస్‌ను గెలవలేదు. ఐసీసీ కప్పులను తమ జట్టు గెలవాలంటే.. కచ్చితంగా భారత్‌లాంటి బలమైన టీమ్‌ను అడ్డుకోవాల్సి ఉందని వెస్టిండీస్ కోచ్ డారెన్ సామీ అభిప్రాయపడ్డాడు. ఈ సిరీస్‌ను తాము వరల్డ్ కప్ అర్హతకు సన్నాహకంగా మార్చుకుంటామని వెల్లడించాడు.

“గత 24 ఏళ్లుగా మాకు భారత్ వేదికగా సిరీస్ దక్కలేదు. ఈసారి గెలిచేందుకు మంచి అవకాశం. మమ్మల్ని మేం సవాల్ చేసుకొని అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తాం. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఐసీసీ ఈవెంట్లలో గెలవాలంటే.. ముందు భారత్ వంటి పెద్ద జట్లను అడ్డుకొనేలా ఆటతీరు ఉండాలి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో క్వాలిఫయర్స్ ఉంటాయి. దక్షిణాఫ్రికా వేదికగా జరగబోయే వరల్డ్ కప్‌లో మేం ఆడేందుకు అర్హత సాధిస్తామనే నమ్మకం ఉంది. ఇప్పుడీ సిరీస్‌ను అందుకు సన్నాహకంగా భావిస్తాం” అని సామీ తెలిపాడు.

మా జట్టులో..

“ప్రస్తుతం మేం బరిలోకి దిగే జట్టులో నాణ్యమైన ప్లేయర్లే ఉన్నారు. ఒకరిద్దరిపైనే మేం ఆధారపడం. మా స్థాయికి తగ్గట్టు ఆడితే ఈపాటికే మేం నేరుగా వరల్డ్ కప్ పోటీలకు అర్హత సాధించేవాళ్లం. కానీ, ఆరు పాయిట్ల తేడాతో మిస్ చేసుకున్నాం. ఇప్పుడు వన్డే క్రికెట్‌లో మెరుగైన పురోగతి సాధించాం. ఇప్పుడు భారత్‌తో సిరీస్‌లో ప్రతి ఒక్కరికీ అవకాశం ఇవ్వడానికి ప్రయత్నిస్తాం. 19 ఏళ్ల కుర్రాడు విటెల్‌లో అద్భుతమైన టాలెంట్ ఉంది. మాకు మోతీ రూపంలో ఓ అద్భుతమైన రిస్ట్ స్పిన్నర్ ఉన్నాడు. గత కొన్నేళ్లుగా అతడి గురించి వినే ఉంటారు. ఇప్పుడు విటెల్ కూడా ఆరంభంలో జట్టు విజయాల్లో ప్రభావం చూపించడం

# టిగోర్ స్థానంలో టాటా కొత్త ఏరిస్ సెడాన్..

## ధర 5.29 లక్షలు






ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా కార్స్ కొత్త కారును లాంచ్ చేసింది. టిగోర్‌కు కొత్త హంగులు జోడిస్తూ సెడాన్ సెగ్మెంట్‌లో ఏరిస్‌ను (ఝ ూవతీఱం) విడుదల చేసింది. దీని ధరను రూ.5.29 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా పేర్కొంది. ఐసీఎన్‌జీ వెర్షన్ ధర రూ.6.29 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 11 నుంచి డెలివరీలు ప్రారంభం కానున్నాయి. మారుతీ సుజుకీ డిజైర్, హ్యుందాయ్ ఆరా మోడళ్లకు గట్టి పోటీ ఇవ్వనుంది.

టాటా ఏరిస్ స్లీక్ డిజైన్‌తో వస్తోంది. టియాగోను తలపించేలా ముందు భాగం డిజైన్ ఉంటుంది. ఎల్‌ఈడీ హెడ్‌ల్యాంప్స్, డీఆర్ఎల్స్ ఇచ్చారు. డైమండ్ కట్ కలిగిన 15 అంగుళాల అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. త్రీస్పోక్ స్టీరింగ్ వీల్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఫ్రీ ఫ్లోటింగ్ కలిగిన 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఇచ్చారు. ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లేకు సపోర్ట్ చేస్తుంది. వెంటిలేటెడ్ సీట్లు, డ్యూయల్ వైర్‌లెస్ ఫోన్ ఛార్జర్లు ఉన్నాయి. ఆరు ఎయిర్‌బ్యాగులు, హైబీమ్ అలర్ట్, ఈఎస్‌పీ, టీపీఎంఎస్, హిల్‌హోల్డ్ కంట్రోల్, బ్లైండ్ వ్యూ మానిటరింగ్, కార్నర్ స్టెబిలిటీ కంట్రోల్, 360 డిగ్రీల కెమెరా, బిల్ట్-ఇన్ డ్యాష్‌క్యామ్ రికార్డర్ ఉన్నాయి.

ఇక ఇంజిన్ విషయానికొస్తే.. ఇది పెట్రోల్, సీఎన్‌జీ వెర్షన్లలో మాన్యువల్, ఆటోమేటెడ్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లతో లభిస్తుంది. ఇందులో 1.2 లీటర్ నాచురల్లీ యాస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ అమర్చారు. ఇది 86 హెచ్‌పీ పవర్‌ను, 113 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మాన్యువల్, ఆటోట్రాన్స్‌మిషన్ కలిగిన ఐ-సీఎన్‌జీ ఆప్షన్‌తోనూ లభిస్తుంది. ఇందులో ట్విన్ సిలిండర్ ఐసీఎన్‌జీ టెక్నాలజీని వినియోగించారు. అయినప్పటికీ 419 లీటర్ల కెపాసిటీ కలిగిన బూట్ స్పేస్ లభించేలా డిజైన్ చేశారు. ప్రత్యేకంగా ప్రైవేట్ కస్టమర్ల కోసం డిజైన్, సౌకర్యం, టెక్నాలజీ, ఫీచర్లు ఉండేలా రూపొందించారు. రోజువారీ వినియోగంతో పాటు, సుదూర ప్రయాణాలకు అనుగుణంగా ఈ సెడాన్‌ను డిజైన్ చేశారు.



# MDR ట్యాక్సో, సెస్సో కాదు..

## ప్రభుత్వానికి రూపాయి రాదు: నిర్మలా సీతారామన్





దిల్లీ: యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ (వీణ= ూఅ ఖూ×) విధింపుపై విపక్షాలు చేస్తున్న విమర్శలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ (చీఱతీఝశ్రీ్ణ ంర్ష్ణుతీఝఱ) స్పందించారు. ప్రతిపాదిత రుసుములు కేవలం రూ.2వేల కన్నా అధికంగా ఉన్న యూపీఐ లావాదేవీలకే వర్తిస్తాయని గుర్తు చేశారు. అలాగని ఇది పన్నో, సెస్సో కాదని, సర్‌ఛార్జీ అంతకంటే కాదని పేర్కొన్నారు. దీంట్లో ఖజానాకు వచ్చేది ఏమీ ఉండదని స్పష్టంచేశారు. డిజిటల్ పేమెంట్స్ ఎకో సిస్టమ్‌లో యూపీఐ సేవలందిస్తున్న పేమెంట్ సర్వీసు ప్రొవైడర్లు, మర్చంట్ బ్యాంకులు, అందులోని భాగస్వామ్య పక్షాలకే ఈ మొత్తం చేరుతుందని వెల్లడించారు.

"ఇది పన్ను కాదు, సెస్ కాదు, సర్‌ఛార్జ్ కూడా కాదు. ఈ ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరదు. మొత్తం ఎండీఆర్‌లో 40 శాతం వినియోగదారులు ఉపయోగించే బ్యాంకులకు, 30 శాతం పేమెంట్ గేట్‌వేకి, 20 శాతం యూపీఐ యాప్‌కి, మిగిలిన 10 శాతం యూపీఐ యాప్ స్పాన్సర్ బ్యాంకుకు వెళ్తుంది. ఈ రుసుములు వ్యాపారి మాత్రమే భరించాలి" అని నిర్మలా సీతారామన్ తెలిపారు. డిజిటల్ చెల్లింపుల సాంకేతిక మౌలిక సదుపాయాలను నిర్వహించడానికి, మెరుగుదలకు, ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడానికి ఈ ఛార్జీని చెల్లింపుల వ్యవస్థలోని భాగస్వామి వర్గాలే పంచుకుంటాయని స్పష్టంచేశారు. ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదన్నారు.

ఎమ్‌డీఆర్ భారం..

వినియోగదార్లపై తక్కువే క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా జరిగే లావాదేవీలపై ఇప్పటికే వ్యాపారులు ఎండీఆర్ చెల్లిస్తున్నారని నిర్మలా సీతారామన్ గుర్తుచేశారు. యూపీఐలో లావాదేవీలపై ఎండీఆర్‌ను వినియోగదారులపై పడే ఛార్జీగా చూడకూడదన్నారు. రూ.2 వేలు వరకు యూపీఐ లావాదేవీలు ఉచితంగానే కొనసాగుతాయని తెలిపారు. వ్యక్తి నుంచి వ్యాపారికి చేసే లావాదేవీల్లో సుమారు 96 శాతం ఈ పరిధిలోకి రావని పేర్కొన్నారు. ప్రతిపాదిత ఎండీఆర్ వల్ల వినియోగదారులపై భారం పడుతుందన్న విమర్శల వేళ నిర్మలా సీతారామన్ ఈ మేరకు స్పష్టతనిచ్చారు. అక్టోబర్ 15 నుంచి కొత్త ఛార్జీలు అమల్లోకి రానున్నాయి




## ఏఐ మోడల్స్‌కు ఏఐతోనే ట్రైనింగ్.. ఉద్యోగులపై ఓపెన్ ఏఐ వేటు

ప్రస్తుతం అన్ని రంగాల్లో ఏఐ హవా కొనసాగుతోంది. కృత్రిమ మేధను మరింత అభివృద్ధి చేయడానికి ఏఐ కంపెనీలు కృషి చేస్తున్నాయి. ఇందులో భాగంగా చాట్‌జీపీటీ రూపకర్త ఓపెన్‌ఏఐ .. తమ మోడళ్లకు మనుషుల సహజ స్పందనపై శిక్షణనివ్వడానికి కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించింది. అయితే ఏఐకి ట్రైనింగ్ ఇవ్వడానికి కూడా ఆ ఉద్యోగులు.. ఏఐనే వాడుతుండడంతో అటువంటి వారిపై వేటు వేసింది.

తమ ఏఐ చాట్‌బాట్ ఎలా స్పందిస్తుందో అంచనా వేయడానికి, చాట్‌జీపీటీ వినియోగదారుల ప్రాంప్ట్‌లను చదవడానికి ఓపెన్ ఏఐ సంస్థ వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించింది. వాటిని చదివిన తర్వాత ఉద్యోగులు ఏఐ ప్రతిస్పందనలను విశ్లేషించి.. వినియోగదారుడు ఏమి అడిగారో ఆ సమాచారాన్ని మాత్రమే ఇచ్చేలా చర్యలు తీసుకుంటారు. ఇందుకుగానూ కంపెనీ వారికి గంటకు 50 డాలర్ల (సుమారు రూ.4,795) జీతం అందిస్తోంది. అయితే.. వీరిలో చాలామంది కంపెనీ మోడళ్లకు స్వయంగా శిక్షణ ఇవ్వడానికి బదులుగా.. ఏఐ నే వాడి ట్రైనింగ్ ఇస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన యాజమాన్యం.. సదరు ఉద్యోగులను సంస్థ నుంచి తొలగించింది.

విపణిలోకి మివీ స్మార్ట్‌ఫోన్

ఇలా కృత్రిమ మేధ సాయంతో ఏఐకి శిక్షణనివ్వడం వల్ల 'మోడల్ కొలాప్స్' అయ్యే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ూ×-సృష్టించిన కంటెంట్‌తోనే శిక్షణ పొందుతున్న కొద్దీ.. ఒకే రకమైన సమాచారం రిపీట్ అవుతుందని, కాలక్రమేణా వివిధ మోడల్స్ వాటి కచ్చితత్వాన్ని, వైవిధ్యతను కోల్పోతాయన్నారు.

# లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాంతాన్ని లాభాలతో ముగించాయి. నిన్నటి భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో సెన్సెక్స్ 315 పాయింట్లు, నిఫ్టీ 77 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి. సెన్సెక్స్ ఉదయం 73,525.92 (క్రితం ముగింపు 73,580.54) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీ.. తర్వాత రాణించింది. ఈ క్రమంలోనే 315.20 పాయింట్ల లాభంతో 73,895.74 వద్ద ముగిసింది. నిఫ్టీ 77.40 పాయింట్ల లాభంతో 23,140.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.80గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ, టాటా స్టీల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 105 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4305 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# విదేశాలకు వెళ్లే వారికి VI గుడ్‌న్యూస్..

## ఇంటర్నేషనల్ రోమింగ్ ఫ్రీ




ప్రముఖ టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియా (ఎ×) కొత్త ఆఫర్‌తో ముందుకొచ్చింది. తమ చందాదారులకు ఇంటర్నేషనల్ రోమింగ్‌ను ఉచితంగా అందిస్తోంది. ఎంపిక చేసిన పోస్ట్ పెయిడ్, ప్రీపెయిడ్, ఎంటర్‌ప్రైజ్ ప్లాన్లతో ఈ సదుపాయం ఉచితంగా ఇస్తోంది. ప్రత్యేకంగా ఎలాంటి రోమింగ్ ఛార్జీలూ చెల్లించకుండా 170కి పైగా దేశాల్లో ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ఏడాదికి మూడు ట్రిప్పుల వరకు ఈ అవకాశం కల్పిస్తోంది. తద్వారా రూ.9 వేల వరకు ఆదా చేసుకోవచ్చని తెలిపింది.

సాధారణంగా విదేశాలకు వెళ్లే ప్రయాణికులు పాత సిమ్ తీసేసి, స్థానిక సిమ్ వినియోగిస్తుంటారు. లేదంటే ఇన్‌కమింగ్ కాల్స్, ఓటీపీలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు వేరుగా ఇంటర్నేషనల్ రోమింగ్ ప్యాక్‌తో రీఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. వొడాఫోన్ ఐడియా యూజర్లు మాత్రం కాల్స్, ఓటీపీల కోసం తమ నంబర్‌నే యథాతథంగా కొనసాగించొచ్చు. రూ.501 పైబడిన పోస్ట్ పెయిడ్ ప్లాన్లు, వార్షిక ప్రీపెయిడ్ ప్లాన్ యూజర్లు, రూ.451తో ప్రారంభమయ్యే ఎంటర్‌ప్రైజెస్ ప్లాన్ కలిగిన వినియోగదారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని కంపెనీ తెలిపింది. వీఐ యాప్ ద్వారా రోమింగ్ ఫ్రీ ప్లాన్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చని చెప్పింది. ప్యాకేజీని బట్టి ఇంటర్నేషనల్ డేటా, ఔట్ గోయింగ్ కాలింగ్ ప్రయోజనాలు లభిస్తాయని కంపెనీ పేర్కొంది.

# ప్రేమ.. చిక్కులు.. వాటి మధ్య ఎన్నో మలుపులు.. నయనతార, కవిన్ నటించిన రొమాంటిక్ డ్రామా 'హాయ్' సెప్టెంబర్ 25 నుంచి తమిళ జీ5లో స్ట్రీమింగ్

– నయనతార, కవిన్ ప్రధాన పాత్రధారులుగా నేటితరం ప్రేమ, ఆధునిక సంబంధాలు, సంక్లిష్టతలను ఆసక్తికరంగా ఆవిష్కరించిన చిత్రం

భారతదేశంలోని అగ్రశ్రేణి సూపర్‌స్టార్స్ నటించిన పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన తమిళ జీ5 తన విజయ పరంపరను కొనసాగిస్తోంది. 'జననాయగన్'కు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత, ఇప్పుడు నయనతార, కవిన్ నటించిన 'హాయ్' చిత్రంతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది. విభిన్నమైన ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రం.. నేటితరం సంబంధాలను సరికొత్త కోణంలో ఆవిష్కరిస్తూ, హృదయాన్ని హత్తుకునే ప్రేమకథగా అలరించనుంది.




నయనతార, కవిన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'హాయ్' చిత్రం.. నేటితరం సంబంధాలు, ప్రేమను హృదయానికి హత్తుకునేలా, భావోద్వేగంగా ఆవిష్కరిస్తుంది. నయన్, కవిన్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా.. తెరపై వారి కెమిస్ట్రీ కథకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. నయనతార.. ఆత్మవిశ్వాసం, హుందాతనం, స్వతంత్ర భావాలున్న మహిళ పాత్రలో సహజంగా ఒదిగిపోయారు. ఇక కవిన్.. నిజాయతీ, అమాయకత్వం కలగలిసిన యువకుడిగా ఆకట్టుకున్నారు. అతడి పాత్రలో కనిపించే సున్నితమైన భావోద్వేగాలు ప్రేక్షకులకు వెంటనే కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. ఇద్దరి నటన సహజత్వం ఉట్టిపడేలా, ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రలను ఆవిష్కరించాయి.

»»Hi Trailer Link - https://youtu.be/LVmH0rgWZb8

విష్ణు ఎడవన్ దర్శకత్వం వహించిన 'హాయ్'.. ప్రేమలో బాధ, తిరస్కరణలు ఎదురైనప్పటికీ ప్రేమ కోసం వెతకడం ఆపని ఓ యువకుడి కథను చెబుతుంది. మరోవైపు కుటుంబ సమస్యలతో సతమతమవుతూ, తనకు ఇష్టం లేని పెళ్లి నుంచి తప్పించుకోవాలని ప్రయత్నించే ఓ యువతి కథ కూడా ఇందులో ఉంటుంది. వీరిద్దరి జీవితాలు అనుకోకుండా కలిసిన తర్వాత.. ప్రేమ, అంగీకారం, తమను తాము తెలుసుకునే ప్రయాణం మొదలవుతుంది. ఈ చిత్రంలో ఇంకా ప్రముఖ నటీనటులు రాధికా శరత్‌కుమార్, దివంగత నటుడు కె. భాగ్యరాజ్, ప్రభు తదితరులు నటించారు. వీరి పాత్రలు 'హాయ్'కు మరింత బలాన్ని చేకూర్చాయి. కథలో భావోద్వేగాలను మరింతగా పండించడంలో వారి నటన కీలకంగా నిలుస్తుంది. దిగ్గజ దర్శకుడు, నటుడు, రచయిత కె. భాగ్యరాజ్ తెరపై కనిపించిన చివరి చిత్రాల్లో 'హాయ్' కూడా ఒకటి కావడం ఈ సినిమాకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఆయన నటన ఈ చిత్రానికి చిరస్మరణీయమైన గుర్తింపును అందించనుంది.

»»Hiµµ Watch NOW on ZEE5 - https://zee5.onelink.me/RlQq/5imifu0j

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రేమ, సంబంధాలను అర్థం చేసుకునే క్రమంలో నేటి తరం ఎదుర్కొనే భయాలు, ఆశలు, భావోద్వేగాలను 'హాయ్' కథనం, సహజమైన పాత్రలతో ఆవిష్కరిస్తుంది. హృదయానికి హత్తుకునే కథనంతో తెరకెక్కిన ఈ చిత్రం.. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా, వారి మనసులకు దగ్గరయ్యే అనుభూతినిస్తుంది.

ఈ సందర్భంగా..జీ5 తమిళ్, తెలుగు, మలయాళం బిజినెస్ హెడ్ లాయిడ్ సి. జేవియర్ మాట్లాడుతూ..“ ప్రేక్షకులకు అర్థవంతమైన, గుర్తుండిపోయే అనుభూతిని అందించే విభిన్న కథలను అందించటమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం. ఈ క్రమంలో మా మూవీ లైబ్రరీలో 'హాయ్' సినిమా చేరటం ఎంతో ప్రత్యేకం. నయనతార, కవిన్ వంటి ప్రతిభావంతులైన నటీనటులతో కూడిన అద్భుతమైన తారాగణం, సరికొత్త కథనం, భావోద్వేగాలు ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. నేటితరానికి సంబంధించిన సమకాలీన అంశాలతో తెరకెక్కినప్పటికీ.. 'హాయ్' కథ, కథనం, సరళత ప్రేక్షకులకు హాయిగా అనిపిస్తాయి. నిజాయతీ, హాస్యంతో ఆధునిక సంబంధాల కథను చెప్పడం.. అన్ని వయసుల ప్రేక్షకులకు సులభంగా కనెక్ట్ అయ్యేలా చేయడం ఈ సినిమా ప్రత్యేకత. తమిళ జీ5లో 'హాయ్'ను ప్రత్యేకంగా ప్రీమియర్ చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ప్రేక్షకులు ఈ సినిమాను ఒక మంచి అనుభూతిని పంచే చిత్రంగా ఆదరిస్తారని నమ్మకంగా ఉంది” అన్నారు.

నయనతార మాట్లాడుతూ ““హాయ్'లో నేను స్వతంత్ర భావాలు, ఆత్మవిశ్వాసం కలిగిన మహిళ పాత్రలో కనిపిస్తాను. తన నిర్ణయాలపై ఎంతో స్పష్టతతో, పట్టుదలతో ఉండే ఆమె.. తనలోని భయాలు, భావోద్వేగ సంఘర్షణలను కూడా మోస్తుంటుంది. బలమైన వ్యక్తిత్వంతో పాటు సున్నితమైన భావోద్వేగాలను కలిగి ఉండటం ఈ పాత్రను నాకు ఎంతో ప్రత్యేకంగా అనిపించేలా చేసింది. తాను ప్రేమించే వారి విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండే ఆమె.. ప్రతి విషయంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటుంది. మనసు విప్పి ప్రేమించడం కొన్నిసార్లు కష్టంగా అనిపించినా.. అదే సమయంలో ఎంతో అందమైన అనుభూతిని కూడా ఇస్తుందని ఆమె తెలుసుకుంటుంది. 'హాయ్' నాకు ఎంతో దగ్గరైన సినిమా. నేటి ప్రపంచంలో ప్రేమ ఎలా మారుతోంది, సంబంధాలు ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయనే అంశాలను ఎంతో సహజంగా ఈ సినిమా చూపిస్తుంది. ఒకరికొకరు భిన్నంగా ఉన్నప్పటికీ.. తమలోని అభద్రతలు, భయాలను అధిగమిస్తూ, అంగీకారం, తోడు కోసం ఇద్దరు వ్యక్తులు ఎలా ఒక్కటవుతారనేది ఈ కథలో చక్కగా ఆవిష్కరించారు. సంబంధాలను కొనసాగించే క్రమంలో మనలో జరిగే అంతర్గత సంఘర్షణలతో పాటు.. కుటుంబం నుంచి ఎదురయ్యే ఒత్తిళ్లు, అంచనాలను కూడా ఈ సినిమా ఎంతో సహజంగా చూపిస్తుంది. అందుకే ఈ కథ ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. విష్ణు ఎడవన్‌తో కలిసి పనిచేయడం ఎంతో మంచి అనుభూతిని ఇచ్చింది. కథను ఎంతో సున్నితంగా, నిజాయతీగా తెరకెక్కించారు. అలాగే అద్భుతమైన నటీనటులతో కలిసి ఈ ప్రయాణంలో భాగం కావడం ఎంతో సంతోషంగా అనిపించింది. వారి నటన, సెట్స్‌లోని అనుబంధం సినిమాకు మరింత భావోద్వేగాన్ని తీసుకొచ్చాయి. ఈ పాత్రల్లో ప్రేక్షకులు తమలోని కొన్ని భావాలను చూసుకుంటారని, కథలోని ఆప్యాయత, నిజాయతీ, కథాంశంతో కనెక్ట్ అవుతారని నేను నమ్ముతున్నాను. తమిళ జీ5లో 'హాయ్'ను ప్రేక్షకులు చూసి.. ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నాను” అన్నారు.

కవిన్ మాట్లాడుతూ.. ““హాయ్'లో నాకు అన్నింటికంటే బాగా నచ్చిన విషయం.. తనలోని భావోద్వేగాలను దాచుకోకుండా..తన మనసులో ఉన్నదాన్ని నిజాయతీగా వ్యక్తం చేసే ఓ యువకుడిని కథానాయకుడిగా చూపించడం. సాధారణంగా పురుషులు తమ భావోద్వేగాలను బయటకు చెప్పకుండా ఉండాలని సమాజం ఆశిస్తుంది. కానీ నా పాత్ర మాత్రం తన భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేస్తుంది. అందుకే అతని పాత్ర ఎంతో సహజంగా, ప్రేక్షకులకు సులభంగా కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. ప్రేమ, ప్రేమ తిరస్కరణ, ఆత్మన్యూనత భావం, తాను సరిపోతానా లేదా అనే భయం.. ఇలా ఎన్నో భావోద్వేగాల మధ్య ప్రయాణిస్తూ, తన జీవితంలో అర్థవంతమైన ప్రేమను పొందాలనే ఆశను మాత్రం వదులుకోని యువకుడిగా ఈ పాత్ర ఉంటుంది. బంధాల్లోని సంతోషాలు, బాధలు, ఎత్తుపల్లాలను ఎంతో సహజంగా, ఆప్యాయంగా చూపించడమే ఈ కథ ప్రత్యేకత. నా పాత్ర ఎదుర్కొనే పరిస్థితులు, అతను తీసుకునే నిర్ణయాలు, తాను ప్రేమించిన అమ్మాయి మనసు గెలుచుకోవడానికి పడే కష్టాలు.. ఇవన్నీ నేటి యువతకు ఎంతో సులభంగా కనెక్ట్ అవుతాయి. దర్శకుడు విష్ణు ఎడవన్ ప్రేమ, హాస్యం, భావోద్వేగాలను చక్కగా బ్యాలెన్స్ చేస్తూ ఒక అందమైన, హృదయానికి హత్తుకునే సినిమాను తెరకెక్కించారు.

జెన్ మార్టిన్ అందించిన మెలోడీతో కూడిన సంగీతం, ఆకట్టుకునే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథకు మరింత బలాన్ని చేకూర్చాయి. ఇక 'రసగుల్లా' పాట ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచి ప్రేక్షకుల్లో సెన్సేషన్ క్రియేట్ చేసింది. దాని ఎనర్జీ, క్యాచీ మెలోడీ అందరినీ ఆకట్టుకోవడంతో.. ఈ పాటకు ప్రేక్షకులు ఎంతో ఎంజాయ్ చేశారు. 'హాయ్'కు ఇప్పటికే లభించిన ప్రేమ, ప్రశంసలు మా అందరికీ ఎంతో ఆనందాన్ని ఇచ్చాయి. ఇప్పుడు మరింత మంది ప్రేక్షకులు తమిళ జీ55 ద్వారా ఈ ప్రత్యేకమైన కథను చూసి ఆస్వాదించబోతుండటం నాకు ఎంతో సంతోషంగా ఉంది” అన్నారు.

ప్రేక్షకులు ఈ సరికొత్త ప్రేమకథా చిత్రాన్ని సెప్టెంబర్ 25 నుంచి తమిళ జీ5లో ప్రత్యేకంగా వీక్షించవచ్చు.

## 'లవ్ & వార్' నుండి ఆకట్టుకుంటున్న అలియాభట్ ఫస్ట్ లుక్

రణబీర్ కపూర్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన తర్వాత సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న 'లవ్ & వార్' చిత్రంలో అలియా భట్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో అలియా ఇంతకుముందెన్నడూ కనిపించని గ్లామరస్ లుక్‌లో మెరిసింది. 2027లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'లవ్ & వార్' ఒకటి. ఈ సినిమాలో సంజయ్ లీలా భన్సాలీ తన గత చిత్రాలకు భిన్నమైన ఆధునిక ప్రపంచాన్ని చూపించబోతున్నారు.

మేకర్స్ సోషల్ మీడియాలో అలియా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. విడుదలైన ఈ పోస్టర్‌లో అలియా స్లిట్ స్కర్ట్, ప్రత్యేకమైన హెడ్‌పీస్‌తో కుర్చీలో కూర్చుని కనిపించింది. ఆమె లుక్, స్టైలింగ్, హావభావాలు రెట్రో ఫీల్‌ను అందిస్తున్నాయి. ఈ పాత్రలో అలియా పూర్తిగా కొత్త అవతార్‌లో కనిపించనుందని పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.

సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'లవ్ & వార్'లో రణబీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం 2027 జనవరి 21న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.






## కార్తిక్ జయంతి, రాధిక జయంతి, RaysuN ప్రొడక్షన్స్ “రాయవలస” నవంబర్ 20న గ్రాండ్ గా రిలీజ్

కార్తిక్ జయంతి హీరోగా పరిచయమౌతున్న యాక్షన్ ఎంటర్టైనర్ “రాయవలస”. రాధిక జయంతి దర్శకత్వం వహిస్తున్నారు. ఝఎంబచీ ప్రొడక్షన్స్ పై గోపీ కృష్ణ జె నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. డెబ్యూ హీరో అయినప్పటికీ కార్తిక్ జయంతి పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌తో అందరి దృష్టిని ఆకట్టుకున్నారు.

తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. నవంబర్ 20న ఈ సినిమా ప్రేక్షకులు ముందుకు రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్ లో కార్తిక్ త్రిశూలంతో అమ్మవారి విగ్రహం ముందు నిలబడి వుండటం పవర్ ఫుల్ గా ఉంది.

ఈ చిత్రంలో శ్రీష నులు హీరోయిన్ గా నటిస్తోంది. అన్నపూర్ణమ్మ, అనిత చౌదరి, జయప్రకాశ్, రవి వర్మ, కాశీ విశ్వనాథ్ వంటి సీనియర్ నటులతో పాటు త్రినాథ్ రావు, సుహాస్, కంచరపాలెం రాజు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి అర్జున్ బాలా సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. పూర్ణ చారి, కార్తిక్ జయంతి, తరుణ్ సైదులు లిరిక్స్ అందించగా, రాహుల్ సిప్లిగంజ్, ధనుంజయ్, రోహిత్ పరిటాల, రమ్య బెహరా, సాహితి చాగంటి, సౌజన్య భగవతుల, వాగ్దేవి, అర్జున్, కార్తిక్ జయంతి వంటి ప్రముఖ గాయకులు పాటలను ఆలపించారు.

భావోద్వేగం, యాక్షన్, సంగీతం కలగలిపిన కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా “రాయవలస” ప్రేక్షకులను అలరించనుంది.

నటీనటులు: కార్తిక్ జయంతి, శ్రీష నులు, అన్నపూర్ణమ్మ, అనిత చౌదరి, జయప్రకాశ్, రవి వర్మ, కాశీ విశ్వనాథ్, త్రినాథ్ రావు, సుహాస్, కంచరపాలెం రాజు

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రాధిక జయంతి
కథ, సంభాషణలు: రాఖీ ఎ;
సంగీతం: అర్జున్ బాలా
సినిమాటోగ్రఫీ: విఆర్‌కే నాయుడు (కిట్టు);
ఎడిటింగ్: గ్యారీ బిహెచ్
ఫైట్స్: మల్లేశ్ షాలియోన్
కొరియోగ్రఫీ: రాజ్ పైడే
పీఆర్వో: తేజస్వి సజ్జా


## 'జైలర్2'.. వన్ సన్.. వన్ మూన్ లిరికల్ వీడియో చూశారా?




**రజనీకాంత్ కథానాయకుడి నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'జైలర్2'. విజయవంతమైన 'జైలర్'కు సీక్వెల్ ఇది. కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్, రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ అక్టోబరు 15న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇందులోని 'వన్ సన్ వన్ మూన్' అనే లిరికల్ వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది.**

# సాంకేతిక సార్వభౌమత్వంతోనే దేశ సార్వభౌమత్వం

**కీలక రంగాల్లో దిగుమతి సాంకేతికతపై ఆధారపడకూడదు**
**పరిశ్రమలు భాగస్వాములుగా కాకుండా సహ--సృష్టికర్తలుగా మారాలి**
**కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్**



న్యూఢిల్లీ, త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 25: దేశ సార్వభౌమత్వ పరిరక్షణకు సాంకేతిక సార్వభౌమత్వం అత్యంత కీలకమని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థ, భద్రత, అభివృద్ధికి కీలకమైన రంగాల్లో భారత్ నిరంతరం విదేశీ సాంకేతికతపై ఆధారపడకూడదని స్పష్టం చేశారు. న్యూఢిల్లీలోని పూసా ఎన్ఏఎస్సీ కాంప్లెక్స్‌లో ఉన్న సి. ఆర్. సుబ్రమణియం హాల్‌లో నిర్వహించిన శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి (సీఎస్ఐఆర్) 85వ వ్యవస్థాపక దినోత్సవంలో మంత్రి ప్రసంగించారు. కీలకమైన రంగాల్లో దేశం ఎదుర్కొంటున్న సాంకేతిక ఆధారపడటాన్ని సీఎస్ఐఆర్ ప్రయోగశాలలు గుర్తించాలని సూచించారు. పనితీరు, నాణ్యత, ధరలో అంతర్జాతీయ సాంకేతికతతో పోటీ పడగల స్వదేశీ పరిష్కారాలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. దిగుమతులకు ప్రత్యామ్నాయాలను రూపొందించడానికే పరిమితం కాకుండా ప్రపంచానికి సాంకేతికతను అందించే దేశంగా భారత్ ఎదగాలని ఆకాంక్షించారు.

**స్వాతంత్ర్యానికి ముందే సీఎస్ఐఆర్ ప్రస్థానం**

భారత స్వాతంత్ర్యానంతర ప్రగతికి నాయకత్వం వహించిన అతికొద్ది సంస్థల్లో సీఎస్ఐఆర్ ఒకటని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందే 1942లో ఈ సంస్థ తన ప్రస్థానాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఎనిమిది దశాబ్దాలకు పైగా గొప్ప శాస్త్రీయ వారసత్వాన్ని నిర్మించుకోవడంతోపాటు అనేక రంగాల్లో పరిశోధన సామర్థ్యాలను అభివృద్ధి చేసిందన్నారు.


ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పరిశోధనలను నిరంతరం పునరుద్ధరించడం ద్వారా సీఎస్ఐఆర్ తన శాస్త్రీయ వారసత్వాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. గత విజయాలపైనే ఆధారపడకుండా ఎప్పటికప్పుడు జాతీయ అవసరాలకు అనుగుణంగా పరిశోధనా ప్రాధాన్యాలను మార్చుకోవాలన్నారు.

**రాష్ట్రాలకు ప్రత్యేక గుర్తింపునిచ్చిన ప్రయోగశాలలు**

తోలు సాంకేతికత, ఆభరణాలు, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, రహదారి నిర్మాణం, ఆహార సాంకేతికత, అంతరిక్ష రంగాల్లో సీఎస్ఐఆర్ ప్రయోగశాలలు విశేషమైన ఫలితాలను సాధించాయని మంత్రి తెలిపారు. వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలు తమ ప్రత్యేక శాస్త్రీయ, సాంకేతిక విజయాలను సీఎస్ఐఆర్ ప్రయోగశాలలతో అనుసంధానించుకునే పరిస్థితి ఏర్పడటం సంతోషకరమన్నారు. గత దశాబ్దంలో శాస్త్రీయ విజయాలు ప్రజలకు మరింత చేరువయ్యాయని చెప్పారు. ప్రజల జీవన సౌలభ్యాన్ని పెంచేందుకు అభివృద్ధి చేస్తున్న సాంకేతికతలు, వాటి ప్రయోజనాల గురించి వారికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయ సంస్థలు, సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పరిశోధన నుంచి వినియోగం వరకు వేగం పెరగాలి ప్రయోగశాల నుంచి పరిశ్రమకు, ఆవిష్కరణ నుంచి ఆచరణాత్మక వినియోగానికి సాంకేతికత చేరుకునే సమయాన్ని సీఎస్ఐఆర్ తగ్గించాలని జితేంద్ర సింగ్ చెప్పారు. పరిశోధన పూర్తయిన తర్వాత పరిశ్రమ భాగస్వామి కోసం వెతికే సంప్రదాయ విధానానికి స్వస్తి పలకాలని సూచించారు. సమస్యను గుర్తించే దశ నుంచే పరిశ్రమలను భాగస్వాములను చేయాలన్నారు. “పరిశ్రమలు కేవలం భాగస్వాములుగా కాకుండా సాంకేతికతకు సహ--సృష్టికర్తలుగా మారాలి. శాస్త్రవేత్తలకు సైన్స్, సాంకేతిక అవకాశాలపై అవగాహన ఉంటే, పరిశ్రమలకు మార్కెట్, ఉత్పత్తి విస్తరణ, ధరలు, వినియోగదారుల అవసరాలపై అవగాహన ఉంటుంది. ప్రారంభం నుంచే ఈ రెండు సామర్థ్యాలు కలిస్తే పరిశోధనలను విజయవంతంగా సాంకేతికతలుగా మార్చవచ్చు” అని వివరించారు. పెద్ద కంపెనీలు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు సీఎస్ఐఆర్ ప్రయోగశాలలను పరిశోధన--అభివృద్ధి భాగస్వాములుగా భావించాలని కోరారు. స్టార్టప్‌ను ప్రారంభించడం సులభమే అయినా, దానిని నిలబెట్టాలంటే సాంకేతికత, పరిశ్రమ, మార్కెట్ మధ్య బలమైన అనుసంధానం అవసరమన్నారు. కీలక సాంకేతికతలపై దేశానికే నియంత్రణ ఉండాలివేగంగా మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల్లో సాంకేతిక స్వావలంబన ప్రాధాన్యం మరింత పెరిగిందని మంత్రి తెలిపారు. అణుశక్తి, స్వచ్ఛ ఇంధనం, ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాల్లో కీలక సాంకేతికతలను దేశీయంగా అభివృద్ధి చేసి, వాటిపై నియంత్రణ సాధించాల్సిన అవసరం ఉందన్నారు. నేషనల్ క్వాంటమ్ మిషన్, ఇండియా ఏఐ మిషన్, ఇండియా జీనోమ్ మిషన్‌లను ప్రస్తావిస్తూ శాస్త్ర, సాంకేతిక రంగంలో భారత్ వివిధ తరాలు, మంత్రిత్వ శాఖలను అనుసంధానించే విధానాన్ని అనుసరిస్తోందన్నారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వంతోపాటు దేశమంతా సమష్టిగా పనిచేస్తోందని తెలిపారు. భవిష్యత్తు అవసరాలపై దృష్టివిద్యుత్ ట్రాక్టర్లు, స్వదేశీ ఔషధ సాంకేతికతలు, ఆహార సాంకేతికతలు, నిరంతర ప్రవాహ ఉత్పత్తి ప్రక్రియలు, అధునాతన రహదారి సాంకేతికతలు, సౌరశక్తి పరిష్కారాలు, యంత్రాలతో మురుగు కాలువల శుభ్రత వంటి సీఎస్ఐఆర్ ఆవిష్కరణలను మంత్రి ప్రస్తావించారు. శాస్త్రీయ పరిశోధనల ఫలితాలు ప్రజలు, పరిశ్రమలు, దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కలిగించేలా ఉండాలని చెప్పారు. రైతులు, ఇతర భాగస్వాములతో శాస్త్రీయ సంస్థలు నిరంతరం సంప్రదింపులు జరపడం ద్వారా ప్రయోగశాలల్లో జరుగుతున్న పరిశోధనలపై ప్రజలకు అవగాహన కలుగుతుందన్నారు. సీఎస్ఐఆర్ మస్కట్ ‘సిరా’ ఆవిష్కరణవ్యవస్థాపక దినోత్సవంలో సీఎస్ఐఆర్ ఆవిష్కరణలు, పరిశోధనలకు ప్రతినిధిగా రూపొందించిన నూతన మస్కట్ లి‘సిరా’లిను జితేంద్ర సింగ్ ఆవిష్కరించారు. సీఎస్ఐఆర్ఏ85 ప్రత్యేక తపాలా బిళ్ల, ఇండస్ట్రీ కనెక్ట్ వీడియో, టెక్నాలజీ కాంపెండియంను విడుదల చేశారు. సీఎస్ఐఆర్--పరిశ్రమల సాంకేతిక ప్రదర్శన, సాంకేతిక పరిజ్ఞాన బదిలీలు, సై--ఆర్ట్ గ్యాలరీని కూడా ఏర్పాటు చేశారు. సీఎస్ఐఆర్ ప్రయోగశాలల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పరిశ్రమల ప్రతినిధులు, స్టార్టప్‌ల ప్రతినిధులతోపాటు 14 దేశాలకు చెందిన 40 మందికిపైగా రాయబారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 37 ప్రయోగశాలలుశాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన విభాగం కార్యదర్శి, సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్. కళైసెల్వి మాట్లాడుతూ సీఎస్ఐఆర్ఏ85 చారిత్రకంగా, శాస్త్రీయంగా, వ్యూహాత్మకంగా కీలకమైన మైలురాయిగా పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 37 ప్రయోగశాలలు, 10 వేల మందికిపైగా సిబ్బందితో సీఎస్ఐఆర్ విభిన్న శాస్త్రీయ, సాంకేతిక రంగాల్లో పనిచేస్తోందని తెలిపారు. 2047ను దాటి ప్రగతి సాధించాలివికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో సీఎస్ఐఆర్‌కు ప్రత్యేక బాధ్యత ఉందని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. దేశం 2030, 2047 సంవత్సరాల కోసం దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేస్తున్న నేపథ్యంలో సీఎస్ఐఆర్ తన శాస్త్రీయ వారసత్వాన్ని 2047ను దాటి ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. పరిశోధనలను వేగంగా సాంకేతికతలుగా మార్చడం, పరిశ్రమలతో బలమైన భాగస్వామ్యాలు, సాంకేతిక స్వావలంబన, భవిష్యత్తు జాతీయ అవసరాలకు అనుగుణంగా పనిచేయడం సీఎస్ఐఆర్ తదుపరి ప్రస్థానానికి ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని మంత్రి సూచించారు.

# ఆవేశంలో అదుపు మాటల్లో పొదుపు

త్రినెట్ న్యూస్ ప్రత్యేక కథనం: ఒక వ్యక్తి మరుసటి రోజు జరగబోయే క్రికెట్ మ్యాచ్ కోసం చాలా రోజుల నుంచి కష్టపడుతున్నాడు. చాలా బాగా ప్రాక్టీస్ చేశాడు. సరిగ్గా మ్యాచ్ ప్రారంభమైన తర్వాత బ్యాటింగ్ చేయడం కోసం బ్యాట్ పట్టుకొని గ్రౌండ్లోకి దిగగానే ఆటలో అతని ప్రత్యర్థి వర్గం వాళ్లు ఒక కొత్త వ్యక్తిని బౌలర్ గా దించడం జరిగింది. ఇతనికి ఆ బౌలర్ యొక్క బంతి వేసే స్వభావం గురించి ముందుగా ఒక అవగాహన లేకపోవడం వలన సరిగ్గా పరుగులు చేయలేకపోతున్నాడు. ఇది గమనించిన ప్రేక్షకుల్లో ఒక వ్యక్తి “మ్యాచ్ ఆడడం రానప్పుడు ఎందుకు రావాలి? మీకు పరుగులు తీయడం చేతకాదా?” అంటూ అరవడం మొదలుపెట్టాడు. ఆ మాటలు వినపడిన ఈ వ్యక్తికి చాలా కోపం వచ్చింది. ఇప్పుడు అతని ముందు రెండు మార్గాలు ఉన్నాయి. మొదటిది: ఆ బ్యాట్ ని పక్కనపెట్టి, విమర్శించిన ఆ వ్యక్తి దగ్గరికి నేరుగా వెళ్లి “నేను ఈ మ్యాచ్ కోసం ఎన్ని రోజుల నుంచి కష్టపడుతున్నానో తెలుసా నీకు? కనీసం ఆడడమైనా వచ్చా నీకు? నువ్వు ఎప్పుడైనా క్రికెట్ ఆడావా? నా బ్యాటింగ్ గురించి విమర్శించే హక్కు నీకు ఎవరు ఇచ్చారు?” అంటూ అతనితో వాదనకు దిగవచ్చు. రెండవది: నిజంగానే తను ప్రేక్షకులు ఆశించినంతగా పరుగులు తీయలేకపోవడం వల్లనే అతడు విమర్శించాడు కదా అని అర్థం చేసుకొని మరుసటి మ్యాచ్ కోసం మరింత శ్రద్ధగా, మరింత చాకచక్యంగా ప్రాక్టీస్ చేయడం ద్వారా తదుపరి పోటీల్లో ప్రేక్షకులు ఊహించిన దానికన్నా ఎక్కువ పరుగులు చేసి తనేంటో నిరూపించుకోవచ్చు. ఇక్కడ మొదటిది ఆవేశంతో కూడుకున్న పని. రెండవది ఆలోచనతో కూడుకున్న పని. ఎదుటి వారు చేసే ప్రతి విమర్శకూ మనం సమాధానం చెప్పనవసరం లేదు. ఆ విమర్శ నిజంగా మన మంచి కోరి లేదా మన ఎదుగుదల కోరి, మనం మరింతగా రాణించేలా




దోహదపడే విమర్శనా లేక మన మీద ద్వేషంతోనో, అసూయతోనో, మనల్ని బాధపెట్టేందుకు చేసే విమర్శనా అనేది ఒక్కసారి ఆలోచించాలి. నిజంగా మన మేలుకోరి చేసే సద్విమర్శ అయితే అందులో మన వల్ల జరిగిన తప్పేంటో అర్థం చేసుకొని మరోసారి అలా జరగకుండా చూసుకోవాలి. ఒకవేళ మన మనసు నొచ్చుకోడానికే అవతలి వాళ్ళు విమర్శలు చేసినట్లయితే, మన వృత్తిపట్ల మరింత నిబద్ధతతో, ఒక ప్రణాళికతో ఏదైనా ఒక విజయం సాధించి, వారి విమర్శలకు సమాధానంగా అందించాలి. అంతేగాని మనం మంచి వారమని గానీ, మనం బాగానే పనిచేస్తున్నామని గానీ, ఎదుటివారిని భయపెట్టో, బెదిరించో మనం వారిని ఒప్పించలేము. కాబట్టి మన ఆవేశం అదుపులో ఉండి మాట పొదుపుగా ఉంటే మనం ప్రశాంతంగా ఉండగలుగుతాము. మనల్ని రెచ్చగొట్టేలా ఎదుటివారు చేసే విమర్శలకు మనం స్పందిస్తూ పోతే వారి ఉచ్చులో పడిపోతాము ఇక ఎప్పటికీ వారి విమర్శలు ఆగవు, మన సమాధానాలు ఆగవు. విమర్శ చేసే వ్యక్తి, అతని ప్రవర్తన, విమర్శ చేసిన సందర్భం, సమయం అన్నింటిని బట్టి మనం ఎలా స్పందించాలో ఒక నిర్ణయానికి వచ్చిన తరువాతే స్పందించాలి.

**చివరగా ఒక్క మాట:**

క్రికెట్లో ఆట ఆడే వాళ్ళు టీంలో 11 మంది ఉంటారు, చూసే ప్రేక్షకులు మాత్రం వేళల్లో ఉండొచ్చు. వారికి నచ్చినపుడు ప్రశంసిస్తారు, ఆట నచ్చనప్పుడు విమర్శిస్తారు, కానీ వాళ్ళు ఎప్పుడూ ప్రేక్షకులు మాత్రమే ఆటగాళ్లు కాదు. అలాగే మన జీవితం కూడా ఒక ఆటనే. ఏ వ్యక్తి అయిన పూర్తిగా అన్నీ నేర్చుకునే ఈ భూమి మీదకు రాడు. ఒక్కొక్కటీ నేర్చుకుంటూ జీవిస్తాము. నచ్చిన వాళ్ళు మెచ్చుకుంటారు, నచ్చని వాళ్ళు విమర్శిస్తారు.

దేవుడు సృష్టించిన ఈ మనుషుల్లోనే ఒక్కొక్కరూ ఒక్కో దేవుణ్ణి ఇష్టపడతారు. అలాంటిది మనం మామూలు మనుషులం, మనమంటే నచ్చని వాళ్ళు ఉండడం సహజం. ఎందుకంటే అందరి ఆలోచనలు ఒకేలా ఉండవు, అందరూ పెరిగిన వాతావరణం ఒకే విధంగా ఉండకపోవచ్చు. కాబట్టి “నన్నే విమర్శిస్తున్నారు,నన్నే ఎందుకు ఇలా అంటున్నారు, నాకే ఇలా ఎందుకు జరిగింది” అంటూ ప్రశ్నల్లోనే ఇరుక్కుపోకుండా, సరైన సమయంలో, సరైన విజయంతో ఆ విమర్శలకు సమాధానం చెప్పండి. అంతేగానీ మనల్ని విమర్శిస్తూ వారు ఆహ్వానించే ప్రతి యుద్ధంలో మనం పాల్గొనాల్సిన పని లేదు. విమర్శించే వాళ్ళతో రాజీ పడమనట్లేదు, భయపడమనట్లేదు కానీ ఆ విమర్శని ఎలా ఎదుర్కోవాలో ఆలోచించాలి అంటున్నాను.

## కళ్లద్దాలు పెట్టుకొని చూస్తే అభివృద్ధి కనిపిస్తుంది



**మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్**

పరిగి మున్సిపల్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నానని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు. పట్టణంలో ఇప్పటికే పలు వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వారు మాట్లాడుతూ...16వ వార్డులో జరుగుతున్న సీసీ డ్రైన్ పనుల్లో ఎటువంటి జాప్యం జరగడం లేదని తెలిపారు. పనులు కొనసాగుతున్నప్పటికీ నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల అసమర్థ పాలన వలన పట్టణంలో అభివృద్ధి కుంటుపడిందని దాన్ని సరిదిద్దే పనిలో మేమున్నామని తెలిపారు. పనుల్లో భాగంగా రాత్రి డ్రైన్ పైన స్లాబ్ చేయడానికి బండలు దిగాయని అది తెలుసుకొని ఇలా విమర్శలు చేయడం తగదని తెలపడం జరిగింది. గతంలో గంజిరోడ్ లో వర్షాకాలం రోడ్లపైనే మురుగునీరు ప్రవహించేదని చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన వెంబడే ఈవిషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పనులు ప్రారంభించిన విషయం పట్టణ ప్రజలందరూ గమనిస్తున్నారని పేర్కొన్నారు. అందుకే గత ఎన్నికల్లో వార్డు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ హనుమంతు కమల్, పట్టణ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,కో -ఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, అక్కమ్మ బాలరాజు, చంద్రయ్య,జగన్ సెట్,చిన్న నర్సింలు,రాజేందర్, లక్నాపూర్ సర్పంచ్ సందీప్ రెడ్డి,స్థానికులు పాల్గొన్నారు.

## పరిగికి సివిల్ కోర్టు మంజూరు:హర్షం వ్యక్తం చేసిన న్యాయవాదులు



పరిగికి సివిల్ కోర్టు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. జీవో ఎమ్మెస్ నెంబర్ 59 ద్వారా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 200 కొత్త అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులకు మంజూరు ఇచ్చింది. ఇందులో భాగంగా పరిగికి కోర్టు మంజూరైంది. పరిగి బార్ అసోసియేషన్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ కోర్టు మంజూరుకు కృషి చేసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నివాసానికి వెళ్లి అభినందనలు తెలిపి వారిని శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో న్యాయవాదులు బి. లింగం, ఆనంద్ గౌడ్,నరేందర్ యాదవ్,వెంకటరెడ్డి, భక్తు, యాదయ్య యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,ఎం. వెంకటేష్, ఇబ్రహీం ఖాన్, గౌస్,పరిగి బార్ అసోసియేషన్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## కాసాల గ్రామంలో శివాజీ యూత్ అసోసియేషన్ రూ. 83000 వేల రూపాయలకు వినాయక లడ్డు దక్కించుకున్న కుమ్మరి అక్షర సాయికుమార్



హత్నూర మండలం కాసాల గ్రామం శివాజీ యూత్ అసోసియేషన్ నవరాత్రుల్లో పూజలు అందుకున్న వినాయకుడి లడ్డూను దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కుమ్మరి సాయి కుమార్ అన్నారు. హత్నూర మండలం కాసాల గ్రామంలో గురువారం వినాయక నిమర్జనం వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డువేలంలో తొలి లడ్డును సాయికుమార్ రూ. 83000 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ. వినాయకుడి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మహిళలు కోలాటం, బతుకమ్మ ఆడుతూ, భక్తులు భజనలు, భక్తి గీతాలతో ఉత్సాహంగా పాల్గొని వినాయక విగ్రహాన్ని శోభాయాత్రగా నిమర్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వెంకటేశం, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా పండిత్ దీన్ దయాళ్ జయంతి వేడుకలు

అంత్యోదయ ఆశయంతో దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు, ఏకాత్మ మానవతావాద ప్రతిపాదకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను పరిగి పట్టణంలో బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.

స్థానిక బాలాజీ నగర్,కొడంగల్ చౌరస్తా వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి పరిగి పట్టణ బీజేపీ కుటుంబ సభ్యులు,నాయకులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా వక్తలు మాట్లాడుతూ...దీన్ దయాళ్ ఉపాధ్యాయ చూపిన అంత్యోదయ కడపటి వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందడం సిద్ధాంతం దేశ అభివృద్ధికి ఎంతో మార్గదర్శకమని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, పదాధికారులు, బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ఇన్‌చార్జులు,వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా నిమజ్జన మహోత్సవం

**ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

పరిగి పట్టణంలోని ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు భక్తులతో కలిసి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిమజ్జన మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్,పిఏసిఎస్ చైర్మన్ పార్థసారధి పంతులు,పట్టణ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు వెంకట రాములు, కొమిరే. రామచంద్రయ్య,ఆనం.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక




# కృష్ణబిలాల శక్తివంతమైన జెట్‌లే గెలాక్సీల భవితవ్యాన్ని నిర్ణయిస్తున్నాయా?

- నక్షత్రాల పుట్టుకను అడ్డుకుంటున్న వేడి ప్లాస్మా ప్రవాహాలు
- కొత్త విధానాన్ని గుర్తించిన భారత్--అమెరికా ఖగోళ పరిశోధకులు

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
గెలాక్సీల కేంద్రాల్లో ఉండే అత్యంత భారీ కృష్ణబిలాలు, వాటి చుట్టూ విస్తరించిన భారీ వాయు నిల్వలను ప్రభావితం చేస్తూ గెలాక్సీల భవిష్యత్తును నిర్ణయిస్తున్న విధానానికి సంబంధించిన కీలక సంకేతాన్ని ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు.కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖకు చెందిన స్వయంప్రతిపత్తి సంస్థ రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్‌ఆర్‌ఐ), అమెరికాలోని అరిజోనా స్టేట్ యూనివర్సిటీతోపాటు పలు సంస్థలకు చెందిన పరిశోధకులు ఈ అధ్యయనాన్ని చేపట్టారు. కృష్ణబిలాల నుంచి వెలువడే శక్తివంతమైన జెట్‌లు గెలాక్సీల చుట్టూ ఉన్న వాయువును వేడెక్కించి నక్షత్రాల పుట్టుకను అడ్డుకుంటున్నట్లు గుర్తించారు.

### గెలాక్సీ కంటే 20 రెట్లు విస్తరించిన వాయు కవచం

గెలాక్సీ అంటే సాధారణంగా ధూళి, నక్షత్రాలతో కూడిన అందమైన సర్పిలాకార నిర్మాణం గుర్తుకొస్తుంది. అయితే గెలాక్సీ ప్రధాన డిస్క్ వెలుపల దాని పరిమాణానికి 10 నుంచి 20 రెట్ల దూరం వరకు పలుచని వాయు కవచం విస్తరించి ఉంటుంది. దీనిని లిసర్కమ్ గెలాక్టిక్ మీడియం (సీజీఎం)లిగా పిలుస్తారు. గెలాక్సీల్లో కొత్త నక్షత్రాలు ఏర్పడేందుకు అవసరమైన ఇంధనాన్ని ఈ వాయు నిల్వ అందిస్తుంది.
సీజీఎంలోని వాయువంతా చల్లబడి సమూహాలుగా ఏర్పడితే అపార సంఖ్యలో నక్షత్రాలతో అత్యంత ప్రకాశవంతమైన భారీ గెలాక్సీలు ఏర్పడాలి. అయితే వాస్తవ విశ్వంలో అలాంటి గెలాక్సీలు కనిపించడం లేదు. గెలాక్సీల కేంద్రాల్లోని సూపర్ మాసివ్ బ్లాక్ హోల్స్ విడుదల చేసే శక్తి, వాయువు చల్లబడి నక్షత్రాలుగా మారకుండా అడ్డుకుంటోందని శాస్త్రవేత్తలు దశాబ్దకాలంగా భావిస్తున్నారు. అయితే ఇది ఎలా జరుగుతుందనే అంశంపై ఇప్పటివరకు స్పష్టత లేదు.



### చిన్న కృష్ణబిలం.. భారీ ప్రభావం

ఒక సాధారణ సూపర్ మాసివ్ కృష్ణబిలం సౌర కుటుంబం పరిమాణంలో ఉండవచ్చు. అయినప్పటికీ దాదాపు 100 బిలియన్ల నక్షత్ర వ్యవస్థలను కలిగి ఉండే గెలాక్సీతో పోలిస్తే అది చాలా చిన్నది. ఇంత చిన్న కేంద్ర ప్రాంతంలోని కృష్ణబిలం, విస్తారమైన సీజీఎంను ఎలా ప్రభావితం చేస్తుందనే విషయాన్ని పరిశోధకులు అధ్యయనం చేశారు.
కృష్ణబిలాలు తమ చుట్టూ ఉన్న వాయువు, ధూళిని ఆకర్షించడమే కాకుండా అత్యంత వేడిగా ఉండే ప్లాస్మాను శక్తివంతమైన జెట్‌ల రూపంలో బయటకు విడుదల చేస్తాయి. విద్యుత్ ఆవేశం కలిగిన కణాలతో కూడిన ఈ ప్లాస్మా జెట్‌లు సీజీఎంలోని వాయువుపై చూపే ప్రభావాన్ని భారత్, అమెరికా శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది.

### వాయువుకు శక్తినిస్తున్న జెట్‌ల ఢీ

కృష్ణబిలం నుంచి వెలువడిన జెట్ తొలిసారిగా సీజీఎంలోని వాయువును ఢీకొన్నప్పుడు బలమైన కుదుపు ఏర్పడుతుందని పరిశోధకులు గుర్తించారు. ఈ ఢీ కారణంగా వాయువు శక్తిని పొంది ప్రకాశిస్తుంది. ఇలా వేడెక్కిన వాయువు గెలాక్సీలో కొత్త నక్షత్రాలు ఏర్పడకుండా అడ్డుకుంటుంది.
ఎలక్ట్రాన్లు చేరడం లేదా తొలగిపోవడం వల్ల అయనీకరణం చెందిన వాయువు ప్రత్యేకమైన కాంతిని విడుదల చేస్తుంది. పరిశోధకులు సీజీఎంలో ఈ కాంతి సంకేతాల కోసం అన్వేషించారు. గెలాక్సీ చుట్టూ అన్ని దిశల నుంచి సేకరించిన సమాచారాన్ని సగటున పరిశీలించినప్పుడు ఎలాంటి స్పష్టమైన సంకేతం కనిపించలేదు. అయితే కృష్ణబిలం జెట్ ప్రయాణించే దిశలో పరిశీలించగా బలమైన సంకేతం నమోదైంది.
“జెట్ అన్ని దిశల్లోని వాయువును సమానంగా ప్రభావితం చేయకుండా, అది ప్రయాణించే మార్గంలోని వాయువును మాత్రమే ప్రకాశింపజేస్తున్నట్లు గుర్తించాం” అని ఆర్‌ఆర్‌ఐ ఖగోళశాస్త్ర, ఖగోళ భౌతికశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, పరిశోధనా పత్రం ప్రధాన రచయిత్రి నమ్రతా రాయ్ తెలిపారు. ఈ అధ్యయన ఫలితాలు ‘ది ఆస్ట్రోఫిజికల్ జర్నల్ లెటర్స్’లో ప్రచురితమయ్యాయి.

### రెండు ప్రాంతాల్లో బలమైన సంకేతాలు

జెట్ తొలిసారి సీజీఎంను తాకే గెలాక్సీ నక్షత్ర డిస్క్ అంచు వద్ద, అలాగే వేగం తగ్గిన జెట్ సీజీఎం బయటి సరిహద్దులోని వాయువును ఢీకొనే ప్రాంతంలో బలమైన సంకేతాలు కనిపించాయి. గట్టి వస్తువును బలంగా కొట్టినప్పుడు ఎదురయ్యే కుదుపు మాదిరిగా అక్కడ శక్తి విడుదలవుతోందని పరిశోధకులు వివరించారు.
సాధారణంగా చల్లని వాయువు సమూహాలుగా మారి నక్షత్రాల పుట్టుకకు కారణమవుతుంది. అయితే కృష్ణబిలం నుంచి వెలువడే జెట్ తన మార్గంలోని వాయువును వేడెక్కించి, అస్థిరపరుస్తుంది. ఫలితంగా వాయువు సమూహంగా మారకపోవడంతో నక్షత్రాల నిర్మాణం తగ్గిపోతుంది. ఈ విధంగా గెలాక్సీ కేంద్రంలోని కృష్ణబిలం దానిని నిశ్శబ్దమైన, క్రియాశీలత తక్కువ గెలాక్సీగా మార్చగలదని పరిశోధకులు తెలిపారు.
“కృష్ణబిలాలు తాము ఉన్న చిన్న కేంద్ర ప్రాంతాన్ని దాటి, అత్యంత దూరంలోని గెలాక్సీ పరిణామాన్ని కూడా ప్రభావితం చేయగలవనేది ఈ పరిశోధనలోని విస్తృతమైన అర్థం” అని అరిజోనా స్టేట్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్, పరిశోధన సహ రచయిత్రి సంచయితా బోర్తాకూర్ పేర్కొన్నారు.

# తెలంగాణలో జనసేన పోరాటానికి మరో ముందడుగు

- బాధితుల గొంతుకగా జనసేన చేసిన పోరాటం ఫలించింది
- -జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
తెలంగాణలో 22–ఎ నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ చట్టబద్ధమైన అనుమతులు కలిగిన ఓపెన్ ప్లాట్లు, ఇళ్లు, తదితర ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మార్గం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాన్ని జనసేన స్వాగతిస్తోందని పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ స్పష్టం చేశారు. 22–ఎ బాధితుల సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడంలో, ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకురావడంలో జనసేన చేసిన పోరాటాన్ని ప్రత్యేకంగా గుర్తించాల్సిన అవసరం ఉందని, 22–ఏ సమస్యపై ఇందిరాపార్క్ వద్ద 22–ఏ బాధితులతో కలిసి, జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు వేలాదిమందితో నిరసన దీక్ష నిర్వహించి, ప్రైవేట్ ఆస్తులను అన్యాయంగా నిషేధిత జాబితాలో చేర్చడం, రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం, ఆస్తిహక్కులు స్తంభించిపోవడం వంటి సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందని అన్నారు. జనసేన లేవనెత్తిన ప్రశ్నలకు, 22–ఏ బాధితుల ఆవేదనకు ప్రభుత్వం ఇప్పుడు స్పందించే దిశగా అడుగులు వేస్తుండటం జనసేన చేపట్టిన ప్రజా ఉద్యమానికి లభించిన ప్రాధాన్యతకు నిదర్శనమని, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, డీటీసీపీ ఇతర సంబంధిత సంస్థల నుంచి చట్టబద్ధమైన అనుమతులు పొందినప్పటికీ 22–ఎ కారణంగా రిజిస్ట్రేషన్ నిలిచిపోయిన ఆస్తులకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బాధిత కుటుంబాలకు ఉపశమనం కలిగించే అవకాశం ఉందని శంకర్ గౌడ్ వెల్లడించారు. అయితే ఇక్కడితో సమస్య పరిష్కారం అయినట్లు కాదని, 22–ఎలో ఉన్న ప్రతి నిజమైన భూ యజమానికి న్యాయం జరిగే వరకు సమస్య పూర్తిగా పరిష్కారమైనట్లు జనసేన భావించదని అన్నారు. 22–ఎ సమస్యపై జనసేన మొదటి నుంచీ స్పష్టమైన వైఖరితో ఉందని, ప్రజల ఆస్తులను రికార్డుల తప్పిదాలు, శాఖల మధ్య సమన్వయ లోపాలు, పాత భూ రికార్డులు, డిజిటల్ రికార్డుల మధ్య వ్యత్యాసాల కారణంగా నిరవధికంగా స్తంభింపజేయడం సరికాదని పేర్కొన్నారు. తప్పుగా 22–ఎలో చేర్చిన ప్రైవేట్ పట్టా భూములు, వారసత్వ ఆస్తులు, పాత రికార్డుల్లో చట్టబద్ధంగా ఉన్న భూములు, రికార్డు తప్పిదాల వల్ల నిషేధిత జాబితాలో చేరిన ఆస్తులు, రిజిస్ట్రేషన్, రెవెన్యూ రికార్డుల మధ్య వ్యత్యాసాల వల్ల నిలిచిపోయిన ఆస్తులు వంటి కేసులకు కూడా స్పష్టమైన, సరళమైన, కాలపరిమితితో కూడిన పరిష్కార విధానం అవసరమని, 22–ఎ సమస్యను జనసేన రాజకీయ అంశంగా మాత్రమే చూడటం లేదని, ఇది వేలాది కుటుంబాల ఆస్తి హక్కులు, జీవితకాల పొదుపులు, పిల్లల విద్య, వైద్యం, వివాహాలు, వ్యాపార అవసరాలతో ముడిపడి ఉన్న ప్రజా సమస్య.” ప్రజల సమస్యను ప్రభుత్వం గుర్తించి పరిష్కారం వైపు అడుగులు వేయడం స్వాగతించదగిన పరిణామమని అన్నారు. ఈ మార్పు వెనుక 22–ఎ బాధితుల ఆవేదనతో పాటు, జనసేన నిరంతర ప్రజా పోరాటం, నిరసనలు, ప్రభుత్వంపై తీసుకొచ్చిన ప్రజాస్వామ్య ఒత్తిడి కూడా ఉందని పునరుద్ఘాటించారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం అమలులో ఎక్కడైనా ఆలస్యం జరిగినా, నిజమైన భూ యజమానులకు న్యాయం జరగకపోయినా బాధితుల పక్షాన నిలబడి తదుపరి కార్యాచరణను కొనసాగిస్తామని శంకర్ గౌడ్ అన్నారు.

# దేశ రక్షణలో బీఎస్ఎఫ్ దే అగ్రభాగం

- నక్సలైట్లు, దేశ వ్యతిరేకశక్తుల పీచమణచడంతో కీలక పాత్ర
- జవాన్లకు మౌలిక సౌకర్యాలు కల్పన మోదీ ప్రభుత్వ సంకల్పం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
దేశ రక్షణలో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) అగ్రభాగాన నిలుస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. నక్సలైట్లు, దేశ వ్యతిరేక శక్తుల పీచమణచడంలో బీఎస్ఎఫ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. బీఎస్ఎఫ్ సిబ్బంది రక్షణ కవచంలా నిలవడంవల్లే మల్కాన్‌గిరి ప్రాంతం శాంతి, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందనక్నారు. శుక్రవారం చెన్నైలోని బీఎస్ఎఫ్ సెక్టార్ హెడ్‌క్వార్టర్స్ లో నూతనంగా నిర్మించిన పరిపాలనా, నివాస సౌకర్యాల భవనాలను ప్రారంభించారు. రూ.11.07 కోట్లతో నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ (గూనవ దీశ్రీశీషని)ను, రూ. 4.74 కోట్ల వ్యయంతో నిర్మించిన గెటిజెట్ ఆఫీసనర్స్ భవనాన్ని. రూ.9.86 కోట్ల వ్యయంతో నిర్మించిన సిబ్బంది బ్యారక్‌ను, రూ.5.30 కోట్ల వ్యయంతో నిర్మించిన సబార్డినేట్ అధికారుల భవనాన్ని ప్రారంభించారు. బీఎస్ఎఫ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఎస్ఎఫ్ అదనపు డైరెక్టర్ జనరల్ (గూణ+), సెవాంగ్ నాంగ్యాల్, ప్రత్యేక డైరెక్టర్ జనరల్(ఖూఔణ) ఇంజనీర్ వివేక్ నంద్ వివేక్, చీఫ్ ఇంజనీర్ (దక్షిణ ప్రాంతం), ఖూఔణ, చెన్నై ఎ. శ్రీనివాస రావు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఫ్రంటియర్




హెడ్‌క్వార్టర్స్,(ఒడిశా) సి.హెచ్. సేతురామ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, సెక్టర్ హెడ్‌క్వార్టర్స్, ( చెన్నై) విజయ్ సిన్హా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఖూఔణ చెన్నై) జి.ఎస్. రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జవాన్లను ఉద్దేశంచి కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, చెన్నైలోని దీఖీ హెడ్ క్వార్టర్స్ లో పరిపాలనా భవనం, అధికారులు నివాసాలు, కింది స్థాయి అధికారుల నివాసాలు, వీర జవాన్ల కోసం నిర్మించిన నూతన నివాస సముదాయాలను ప్రారంభించిడం సంతోషంగా ఉందన్నారు. 2014లో బీఎస్ఎఫ్ చెన్నై--మల్కాన్‌గిరి సెక్టర్ ఏర్పడినప్పటి నుంచి నక్సలైట్లు, దేశ వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా మన రక్షణ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగంగా పనిచేస్తోంది. ఈ సెక్టర్ సిబ్బంది చూపిస్తున్న ధైర్యం, అప్రమత్తత మరియు అంకితభావం దీఖీ నినాదమైన “జీవితాంతం కర్తవ్యం” అనే మాటలకు నిజమైన అర్థాన్ని చూపిస్తున్నాయి. ఈ రోజు మల్కాన్‌గిరి శాంతి, అభివృద్ధికి కొత్త యుగంలోకి అడుగుపెట్టింది. మౌలిక సదుపాయాల రంగంలో కూడా అక్కడ నిరంతర అభివృద్ధి జరుగుతోంది. ఇది మీలాంటి వీర జవాన్లు ఒక అభేద్యమైన రక్షణ గోడలా నిలబడి దేశాన్ని కాపాడటం వల్లే సాధ్యమైంది.
దేశానికి రక్షణ కల్పించడంలో బీఎస్ఎఫ్ అగ్రభాగాన నిలిచింది. దేశ సరిహద్దులను రాత్రింబవళ్లు కాపాడేందుకు దీఖీ సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. దేశాన్ని కాపాడే మన జవాన్లు కూడా సురక్షితంగా ఉండేందుకు వారికి అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పం.
ఈరోజు ప్రారంభించిన ఈ ఆధునిక బ్యారక్ కేవలం ఒక భవనం మాత్రమే కాదు. ప్రతికూల పరిస్థితుల్లో, మైనస్ ఉష్ణోగ్రతల్లో, ఎన్నో సవాళ్ల మధ్య కూడా దేశ సరిహద్దులను కాపాడుతున్న వీర సిబ్బంది, జవాన్ల పట్ల మన గౌరవానికి ఇది ఒక ప్రతీక. ఈ కొత్త ప్రాంగణంలో జవాన్లకు విశ్రాంతి, పరిశుభ్రత, రోజువారీ అవసరాలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించాం. డ్యూటీ పూర్తయిన తర్వాత మన జవాన్లకు మానసికంగా, శారీరకంగా విశ్రాంతి తీసుకుని మళ్లీ ఉత్సాహంగా, అంకితభావంతో మరియు ఉన్నతమైన మనోధైర్యంతో విధులు నిర్వహించేలా మంచి వాతావరణాన్ని కల్పించడం మన లక్ష్యం.
దక్షిణ భారతదేశంలో విధులు నిర్వహిస్తున్న దీఖీ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, పిల్లలు, భవిష్యత్తులో చెన్నై సెక్టర్ ద్వారా వివిధ సంక్షేమ సౌకర్యాలు, పరిపాలనా సహాయం, వైద్య సేవలు మరియు విద్యా సౌకర్యాలను పొందగలరు. అందరం కలిసి బలమైన, సురక్షితమైన అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# హబ్సిగూడ గణనాథుడి సేవలో అసెంబ్లీ స్పీకర్..

**తార్నాక, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 25 :**
హబ్సిగూడలోని నవకార్ గోల్డ్ జ్యూవెల్లరి షాప్ యజమాని అమిత్ జెన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథులుగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులకు నిర్వాహకులు స్వాగతం పలికి, ఉత్సవాల వివరాలను తెలియజేశారు. అనంతరం మండప నిర్వాహకులు





సుమారు 5 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మండపం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో స్థానికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ నిలంబూరు బయలుదేరి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
ప్రతిష్టాత్మక ‘ఆర్యదాన్ ముహమ్మద్ - 2026’ బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026 అవార్డు సీఎం రేవంత్ రెడ్డి కి దక్కింది.
కేరళ దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు ను ప్రదానం చేయనున్నారు. రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, దూరదృష్టి గల నాయకత్వానికి గానూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

# విశాఖ డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టండి

### ఎస్టీ టెలీమీడియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనాతో మంత్రి లోకేష్ భేటీ

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25: అహ్మదాబాద్ (గుజరాత్):**
డేటా సెంటర్లు (ఆు +ఙజ), కమ్యూనికేషన్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీలో పేరుపొందిన ఎస్టీ టెలిమీడియా (ఎస్టీ టెలీమీడియా, సింగపూర్ ) సంస్థ వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనా (స్ట్రాటజీ అండ్ సస్టైనబిలిటీ), చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (గ్లోబల్ డేటాసెంటర్స్, ఇండియా) లలిత్ టి.కన్నాలతో రాష్ట్ర విద్య, ఐటీ , ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అహ్మదాబాద్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, డేటా సెంటర్ హబ్ గా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. ఇప్పటికే గూగుల్ పనులు ప్రారంభించగా, రిలయన్స్ వంటి సంస్థలు డేటా సెంటర్లు ఏర్పాటుకు ముందుకు వచ్చాయని చెప్పారు. ఎస్టీ టెలీమీడియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనా మాట్లాడుతూ, తమ సంస్థ ఇప్పటికే 10 ప్రధాన నగరాల్లో 400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్లను నిర్వహిస్తోందని చెప్పారు. తమకు మైక్రోసాఫ్ట్, సిస్కో వంటి వెయ్యికి పైగా కస్టమర్లు ఉన్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25 (ట్రైనెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన కొల్లు నర్సింహా రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ ఉ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్, మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న, బి సి సెల్ మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేష్, బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గె నరేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నోముల యాదగిరి, మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి మురళి, తవిటి రాజు,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, ఎన్ఎస్యూఐ మండల నాయకులు లోడి మహేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్, నాయకులు బొబ్బలి అంజిరెడ్డి, పాశం అనంత రెడ్డి, తవిటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి రాష్ట్రస్థాయి వేడుకలకు బుచ్చయ్యకు ఆహ్వానం



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వేడుకలు నేడు (సెప్టెంబరు 26న) రవీంద్రభారతిలో జరగనున్న రాష్ట్రస్థాయి ఉత్సవాలకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన రజక సంఘం రాష్ట్ర నాయకులు ఎలిమినేటి బుచ్చయ్యకు ఆహ్వానం అందింది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఐలమ్మ జయంతి వేడుకలకు ఆహ్వానం అందడం సంతోషంగా ఉందన్నారు.

# ఏరియల్ వ్యూను పరిశీలిస్తున్న హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
హైదరాబాద్ నగరంలో గణేష్ నిమజ్జనం ఏరియల్ వ్యూను పరిశీలిస్తున్న హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, డీజీపీ సివి ఆనంద్, సిపి సజ్జనార్, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా



త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..


# ఆకట్టుకున్న 'ఎరుక' నాటిక ప్రదర్శన






**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ 25:**
ప్రముఖ రచయిత మాడభూషి దివాకరబాబు రచించిన 'ఎరుక' నాటిక రవీంద్రభారతిలో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సామాజిక స్పృహను, మానవీయ విలువలను ప్రతిబింబించేలా రూపొందిన ఈ నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. ఈ నాటికలో ఆచార్య కోట్ల హనుమంతరావు ప్రధాన పాత్రలో నటించి తన అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా కుమారి కోట్ల సన్నిధి ఎలుక పాత్రలో లీనమై, పాత్రకు జీవం పోస్తూ.. అద్భుతమైన నటనను ప్రదర్శించారు. ఆమె హావభావాలు, సంభాషణల పలుకుబడి, పాత్రలోని భావోద్వేగాలను ఆవిష్కరించిన తీరు ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. కార్యక్రమానికి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు, ప్రముఖ దర్శకుడు రేలంగి నర్సింగరావు, ఆచార్య అలేఖ్య, డీసీఎన్ మూర్తి తదితర ప్రముఖులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 'ఎరుక' నాటికలోని సామాజిక అంశాలను, రచయిత మాడభూషి దివాకరబాబు రచనా ప్రతిభను ప్రశంసించారు. సమాజంలో మారుతున్న విలువలు, మానవ సంబంధాలు, వ్యక్తి బాధ్యతలను నాటిక ద్వారా చక్కగా ఆవిష్కరించారని పేర్కొన్నారు.
సాహిత్యం, నాటకరంగం, సమాజం మధ్య ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పేలా 'ఎరుక' ప్రదర్శన సాగింది. నాటిక ముగిసిన అనంతరం ప్రేక్షకులు కళాకారులకు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా కుమారి కోట్ల సన్నిధి ఎలుక పాత్రలో చూపిన ప్రతిభకు విశేష స్పందన లభించింది.

# ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సేవలు చిరస్మరణీయం

## 'కళావైభవం' పేరిట ఘనంగా ఆరో వర్ధంతి కార్యక్రమం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
గాన గంధర్వుడు, పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆరో వర్ధంతిని పురస్కరించుకొని రామ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం 'కళావైభవం' పేరిట సంగీత విభావరి నిర్వహించారు. చిక్కడపల్లిలోని శ్రీత్యాగరాయ గానసభ కళా వెంకట దీక్షితులు వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో గాయనీగాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన మధుర గీతాలను ఆలపించి సంగీతాభిమానులను అలరించారు.
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతీయ సినీ సంగీత ప్రపంచంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చెరగని ముద్ర వేశారని కొనియాడారు. అనేక భాషల్లో వేలాది పాటలు ఆలపించి కోట్లాది మంది హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఆయన గాత్రమాధుర్యం, వినయం, కళాకారుల పట్ల చూపిన ఆదరణ భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.
కార్యక్రమానికి న్యూమిస్మాటిస్ట్, సుమధుర గాయకుడు, బహుముఖ కళాకారుడు శ్రీ రామ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'కేఎస్ చిత్ర--కళానందనం మ్యూజిక్ అవార్డు--2025' గ్రహీత, గాయని




డాక్టర్ ప్రేమతి భారతి నాగరాజు ప్రత్యేక గాయనిగా పాల్గొని పాటలను ఆలపించారు.
వంశీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, కళాబ్రహ్మ శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ శ్రీనాథ్‌రావు, శ్రీ విద్యానాథ్ తదితరులు ఆత్మీయ అతిథులుగా పాల్గొన్నారు. కళాకారులు, సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఎస్పీ బాలసుబ్రహ్మణ్యానికి ఘనంగా నివాళులర్పించారు.

# చిన్నక్రాంతి కాలనీలో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం..




**మేడిపల్లి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
చెంగిచర్ల డివిజన్ చిన్నక్రాంతి కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుని నిమజ్జనోత్సవం అత్యంత శోభాస్కరంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. ఉదయం నుంచే మండపం వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కాలనీవాసులంతా కలిసి స్వామివారికి దివ్య హారతులు అర్పించి జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ జయజయధ్వానాలు చేశారు. లడ్డు వేలం పాటలో ఒక లక్ష ముప్పై వేలకు శ్రీదర్ యాదవ్ దంపతులు లడ్డూను కైవసం చేసుకోగా, కలశంను ముప్పై ఐదు వేల రూపాయలకు ఉమేష్ దంపతులు వేలం పాటలో దక్కించుకున్నారు..కోలాహలంగా సాగిన లడ్డూ, కలశం వేలం పాటల్లో కాలనీవాసులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వామివారి ప్రసాదమైన లడ్డూను దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని శ్రీధర్ యాదవ్ దంపతులు ఆనందం వ్యక్తం చేయగా, కలశాన్ని వేలంలో దక్కించుకున్న ఉమేష్ దంపతులను కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు మాట్లాడుతూ... "ప్రతి ఏటా మన కాలనీలో వినాయక చవితి వేడుకలను ఎంతో భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. అనంతరం విద్యుత్ దీపాలు, రంగురంగుల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై వినాయకుడిని అధిష్ఠింపజేసి, దారిపొడవునా బాణసంచా కాల్చుతూ కాలనీ వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. శోభాయాత్రలో యువకులు, మహిళలు, పిల్లలు చేసిన నృత్యాలు, భజనలు, తప్పుటడుగుల డప్పు వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా చెరువు వద్ద శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, కాలనీ సమృద్ధిగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ స్వామివారిని భక్తిపారవశ్యంతో నిమజ్జనం చేశారు. భక్తులందరికీ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

# రెండు అంతర్జాతీయ రికార్డులు నెలకొల్పిన బాపట్ల వాస్తవ్యులు గొట్టె కళ్యాణ రావు, అంజమ్మ గార్ల పుత్రుడు గొట్టె శ్రీనివాస్

**బాపట్ల, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబరు 25:**
12 గంటలపాటు అప్రతిహతంగా 100కి పైగా పాటలుపాడి రెండు అంతర్జాతీయ రికార్డుల బుక్స్ రోలింగ్ స్టోన్స్ బుక్ ఆఫ్ గ్లోబల్ రికార్డ్స్ మరియు సూపర్ నోవా బుక్ ఆఫ్ యూనివర్సల్ రికార్డ్స్ లలో నమోదు.
వృత్తిరీత్యా లెక్చరర్ గా పనిచేస్తూ తనకు ఎంతో ఇష్టమైన సంగీతం సాధన చేస్తూ, తనకంటూ ఒక ప్రత్యేకత సాధించాలని నిర్విరామంగా 100కు పైగా అక్కినేని నాగేశ్వరరావు, నాగార్జున, నాగచైతన్య నటించిన చిత్రాల నుండి ఎన్నుకొని పాడి రికార్డు సృష్టించి "రోలింగ్ స్టోన్స్ బుక్ ఆఫ్ గ్లోబల్ రికార్డ్స్" మరియు "సూపర్ నోవా బుక్ ఆఫ్ యూనివర్సల్ రికార్డ్స్" సంస్థల అధినేత సింప్సన్ వరిగంజి మరియు సంస్థ ఆంధ్ర ప్రదేశ్ కో ఆర్డినేటర్ కింగ్, సూపర్ నోవా సంస్థ డైరెక్టర్లు శ్రీమతి అర్చన కుడిగంటి మరియు శ్రీమతి శ్రీలక్ష్మి కప్పగంతుల చేతులమీదుగా రికార్డుల సర్టిఫికెట్లు అందుకున్నారు.
గౌరవ అతిథి తెలుగు, తమిళ చిత్రాల హీరో మరియు తెలంగాణ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కిరణ్ చేతులమీదుగా రోలింగ్ స్టోన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జ్ఞాపికను సంగీత




దర్శకులు, నంది అవార్డు గ్రహీత సంతోష్ చేతుల మీదుగా సూపర్ నోవా బుక్ ఆఫ్ యూనివర్సల్ రికార్డ్స్ షీల్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమం శ్రీశీ మ్యూజిక్ ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించడం జరిగింది.

# ఎస్జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు పల్లెర్ల విద్యార్థులు




**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):**
ఎస్జీఎఫ్ఐ ఉమ్మడి నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ చెరువన్నారం పాఠశాలలో నిర్వహించిన 14, 17 సంవత్సరాల బాలబాలికల హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి తండా రాదేశ్ 14 సంవత్సరాల బాలుర విభాగంలో, అదే విధంగా ప్రణతి 14 సంవత్సరాల బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటనరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని, రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు డాక్టర్ జెట్ట రవీందర్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, నిరంతర సాధన ఫలితంగానే ఈ ఎంపిక సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎపీఎస్ చైర్మన్ సుమిత్ర,గ్రామ సర్పంచ్ తండ మంజుల,పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# అలరించిన తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 25:**
ఇందిరా ఈవెంట్స్ ఆధ్వర్యంలో తెలుగు, హిందీ సినీ గీతాలతో నిర్వహించిన సంగీత విభావరి ప్రేక్షకులను విశేషంగా అలరించింది. బుధవారం సాయంత్రం చిక్కడపల్లిలోని శ్రీత్యాగరాయ గానసభ లలిత కళావేదికపై ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది.
ప్రముఖ గాయకులు మాస్టర్ బాలరాజ్‌కుమార్, వెంకట విశ్వనాథ్‌తోపాటు పలువురు గాయనీగాయకులు కరావోకే సంగీతానికి అనుగుణంగా పాత, కొత్త తెలుగు--హిందీ సినీ గీతాలను మధురంగా ఆలపించారు. గాయకుల గాత్రమాధుర్యం, సంగీత ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పలువురు గీతాలకు సంగీతాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది.
ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సంగీతం మానసిక ప్రశాంతతను అందించడంతోపాటు ప్రజల మధ్య అనుబంధాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. వర్ధమాన గాయనీగాయకులకు వేదిక




కల్పించాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు, సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణపతి లడ్డు కైవసం చేసుకున్న మేడి స్వామి మౌర్య



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25(ట్రైనెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిలపెట్టిన గణనాథుని దగ్గర వేలం పాటలో లడ్డు కైవసం చేసుకున్న గ్రామ యువకుడు మేడి స్వామి మౌర్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని వర్షాలు పడుతూ పంటలు మంచిగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని గణనాథుని ప్రసాదం స్వీకరించారు.

# సిద్ధాపురంలో వర్షం పడితే అంతే సంగతి నడవడానికి కూడా విలు ఉండదు

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు25 (ట్రైనెట్ న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం మధిర సిద్ధాపురంలో వర్షం పడితే అంతే సంగతి అన్నట్టు ఉన్నది. నడవడానికి కూడా విలు ఉండదు. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ సందర్భంగా గ్రామస్తుడు రాంపాక మల్లయ్య మాట్లాడుతూ వర్షం పడితే రోడ్డు మధ్యలో గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిల్వ ఉండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు మీద నిల్వ ఉన్న నీరు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి అలాగే రోడ్డు మార్మతులు చేయాలని తెలిపారు.



edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136